

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 373 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 22 మార్చి 2025 | వెల : 4/-



## పరారీలో సెలబ్రిటీలు

- బెట్టింగ్ పాపాల లెక్కలు తేలడం పక్కా!
- బెట్టింగ్ యాప్స్ కేసులపై పోలీస్‌శాఖ లీగల్ ఒపీనియన్‌కు వెళ్లబోతుంది
- స్కిల్ బేస్డ్ గేమ్స్‌కి మాత్రమే ప్రకటనలు చేశామంటున్నారు

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలతో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో పోలీసులు దూకుడుగా ముందుకెళ్తున్నారు. బెట్టింగ్ యాప్స్ యజమానులే టార్గెట్‌గా చర్యలు తీసుకుంటు న్నారు. ఇప్పటికే బెట్టింగ్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న బాధితుల వివరాలు సేకరించారు. బెట్టింగ్ ఊబిలో చిక్కుకుని ఒక్క ఏడాదిలో 15 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తెలంగాణ వ్యాప్తంగా 15 కేసులు నమోదు చేశారు. ఆయా బెట్టింగ్ - మిగతా3లో

## బయట ప్రశ్నిస్తే జైళ్లకు..

## లోపల ప్రశ్నిస్తే సస్పెండ్

రేవంత్ రెడ్డిని ఎన్నుకున్న ఎర్రర్ కారణంగా.. టెర్రర్‌ను చూపిస్తున్నారు

రాహుల్ గాంధీ మొహబ్బత్ క దుకాన్ అని దేశం అంతా తిరుగుతున్నడు

రేవంత్ పాలన నఫ్రత్ కా మకాన్‌గా మారింది

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తదంటే జనం ఏమో అనుకున్నరు


ఎమర్జెన్సీ నాటి అణిచివేతలు, నిర్బంధాలు పునరావృతం అవుతాయి

తెలంగాణలో ఆర్థిక క్షీణతకు అసలు కారణాలు ఇవే.. సభలో హరీశ్‌రావు



హైదరాబాద్

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో ఆర్థిక క్షీణతకు అసలు కారణాలను హరీశ్‌రావు వివరించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు సభలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ పదిహేను నెలల కాలంలో జీఎస్టీ వృద్ధి రేటులో తగ్గుదల, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఆదాయంలో తగ్గుదల, వాహనాల అమ్మకాల్లో తగ్గుదల, దీనికి కారణం ఆర్థిక - మిగతా3లో



## హనీట్రాప్ వ్యవహారంపై అట్టుడికిన అసెంబ్లీ

- సీడీలు ప్రదర్శించిన బీజేపీ ఎమ్మెల్యేలు
- అసెంబ్లీలో హనీట్రాప్ వ్యవహారంపై రగడ
- ముఖ్యమంత్రి సిద్దరామయ్య పసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు సభలో ఆందోళన
- మంత్రులే తమపై హనీట్రాప్ జరిగిందని ఆరోపిస్తున్నారని నినాదాల
- సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు శాలరీ డబుల్!

## తెలంగాణ పరువు తీసిందెవరు?



- కవితపై సీతక్క సీరియస్
- మాకు ఢిల్లీ వ్యాపారాలు తెలియవు
- ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది.. మీ కుటుంబమే
- కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్
- మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది బీఆర్ఎస్సే"
- "మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు
- మహిళా కమిషన్‌కి సభ్యులు లేరు.

హైదరాబాద్

సీఎం రాష్ట్రం పరువు తీస్తున్నారంటూ శాసన మండలిలో కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఘాటుగా స్పందించారు. మీ కుటుంబమే పరువు తీసిందంటూ కవితపై మండిపడ్డారు. మాకు ఢిల్లీ వ్యాపారాలు తెలియవు. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది.. మీ కుటుంబమే.. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్.. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది బీఆర్ఎస్సే" అంటూ సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. "మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు. మహిళా కమిషన్‌కి - మిగతా3లో

## తెలంగాణలో భారీ వర్షం..

## వడగళ్ల వాన



- ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇక్కట్లు
- మధ్యాహ్నం వరకు ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడగా..
- సాయంత్రం కురిసిన వర్షంతో ప్రజలు కాస్త ఉపశమనం



## అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలి

- కులగణనపై మళ్లీ రాహుల్ వ్యాఖ్యలు
- మహద్ సత్యాగహాపైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో దళితులు జరుపుతున్న పోరాటంపైన చర్చించడం జరిగింది
- ఇది సమానత్వం, గౌరవానికి సంబంధించిన పోరాటమని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగుతోంది

## తక్కువ వడ్డీకే రుణాలివ్వండి

- నాబార్డు ఛైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ
- మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలి
- కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలి
- కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలి
- స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలి



హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ శు క్రవారం భేటీ అయ్యారు. ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం కోరారు. మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని సీఎం కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు రేవంత్ విజ్ఞప్తి చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరిన సీఎం.. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్‌లు నిధులు మార్చి 31లోగా ఉపయోగించుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువ ఉపయోగించుకోవాలని సీఎం అన్నారు. - మిగతా3లో

## సీఎం రేవంత్‌రెడ్డితో హరీష్‌రావు భేటీ

- నియోజకవర్గాల్లో ప్రొటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు చేసినట్లు సమాచారం.
- డీలిమిటేషన్‌పై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో పెట్టిన మీటింగ్‌ను బహిష్కరించాం
- చెన్నైలో జరిగే మీటింగ్ కాంగ్రెస్ ఆర్గనైజ్ చేయట్లేదు
- డీఎంకే వాళ్ళు పిలిచారని మేము వెళ్తున్నాం..
- డీఎంకే మాకు ఫ్రెండ్లీ పార్టీ
- ఘోష్ కమిటీ నివేదిక గురించి నాకు తెలియదు
- డీలిమిటేషన్‌పై కాంగ్రెస్ పార్టీకి ఓ స్టాండ్ లేదు...



హైదరాబాద్:

సీఎం రేవంత్‌రెడ్డితో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు భేటీ అయ్యారు. ఆయన వెంట పద్మారావు, మాజీ మంత్రి మల్లారెడ్డి ఉన్నారు. సీఎంతో అరగంటకు పైగా హరీష్‌రావు మాట్లాడారు. నియోజకవర్గాల్లో ప్రొటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు చేసినట్లు సమాచారం. భేటీ అనంతరం పద్మారావు మీడియాతో మాట్లాడుతూ.. - మిగతా3లో



## వచ్చే ఏడాది ఇదేరోజుకి నక్సల్స్‌ని ఏరేస్తాం

- అంతర్గత భద్రత పటిష్టతకు కట్టుదిట్టమైన చర్యలు
- 2026 మార్చి 21వ తేదీ నాటికి దేశంలో పూర్తిగా నక్సలిజాన్ని నిర్మూలిస్తాం
- బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ హయాంలో నక్సల్స్ సమస్య నుంచి దేశానికి విముక్తి లభించనుంది
- దాదాపు నాలుగు దశాబ్దాలుగా దేశంలో అభివృద్ధి ముదుకు సాగలేదు.
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

# హనీట్రాప్ వ్యవహారంపై అట్టుడికిన అసెంబ్లీ



**బెంగళూరు:** కర్ణాటక అసెంబ్లీలో హనీట్రాప్ వ్యవహారంపై రగడ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి సిద్దరామయ్య పసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు సభలో ఆందోళన చేపట్టారు. అసెంబ్లీలో సీడీలను ప్రదర్శించారు. నేతల హనీట్రాప్ వెనుక ఉన్నది ఎవరో తేల్చాలని డిమాండ్ చేశారు. మంత్రులే తమపై హనీట్రాప్ జరిగిందని ఆరోపిస్తున్నారని నినాదాలు చేశారు. నిజనిజాలు ప్రజలకు తెలియని పట్టుబట్టారు. మంత్రులు రాజన్న , సతీష్ జర్కిహెూలి తమపై హనీట్రాప్ కుట్ర జరిగిందని అసెంబ్లీలో గురువారం(మార్చి 20) ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. మరోవైపు కాంట్రాక్ట్లల్లో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ సభలో బీజేపీ ఎమ్మెల్యేలు తమ ఆందోళనను కొనసాగించారు. బిల్లు ప్రతులను అసెంబ్లీలో చింపేశారు. దీంతో పరిస్థితిని అదుపు చేయడానికి స్పీకర్ మార్షల్స్ను రప్పించారు. విపక్షాల నిరసనల మధ్యే ఈ బిల్లును అసెంబ్లీ ఆమోదించింది. అయితే బీజేపీ ఎమ్మెల్యేల తీరుపై సీఎం సిద్దరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హనీట్రాప్ బాధితుల్లో అన్ని పార్టీల నేతలు ఉన్నారని, ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి కమిటీతో దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చినప్పటికి సభలో ఆందోళన చేయడం దారుణమన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు ముఖ్యమంత్రి.

**సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు శాలరీ డబుల్!**

హనీ ట్రాప్ అంశం ఓవైపు కర్ణాటక అసెంబ్లీని కుదిపేస్తున్న వేళ.. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఈరోజు(శుక్రవారం) ఓ కీలక బిల్లుకు ఆమోదం తెలిపింది. సీఎం, ఎమ్మెల్యేల శాలరీని వంద శాతం హైక్ చేసే బిల్లుకు ఆమోద ముద్ర వేసింది. ఇందుకోసం రూ. 10 కోట్లు అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడనుంది. తాజా శాలరీ హైక్ బిల్లు ఆమోదంతో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల జీతం భారీగా పెరగనుంది. ప్రస్తుతం కర్ణాటక సీఎం జీతం రూ. 75 వేలు ఉండగా, అది ఇప్పుడు రూ. 1 లక్షా యాభై వేలకు చేరనుంది. ఇక మంత్రుల జీతం 108 శాతం హైక్ తో రూ. 60 వేల నుంచి లక్షా పాతికవేలకు చేరింది.ఇక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల జీతం రూ. 40 వేల నుంచి రూ. 80 వేలకు చేరనుంది.ఇక వీరందరికీ వచ్చే పెన్షన్ కూడా పెరగనుంది. రూ. 50 వేల నుంచి రూ. 75 వేలకు వీరికి పెన్షన్ లభించనుంది. దీనిపై కర్ణాటక హెూంమంత్రి జీ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. శాలరీ వంద శాతం హైక్ చేయడాన్ని సమర్థించారు. సామాన్యుడు ఎలా ఇబ్బందులు పడతాడో చట్ట సభల్లో ఉన్న తాము కూడా అలానే ఇబ్బందులు పడతామనే విషయం గ్రహించాలన్నారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు పరమేశ్వరన్.

**18 మంది బీజేపీ ఎమ్మెల్యేలు సస్పెండ్..**

**ఎత్తుకొని బయటకు తరలించిన మార్షల్స్**

కర్ణాటక అసెంబ్లీలో రచ్చ జరిగింది. ఈ నేపథ్యంలో సభకు అంతరాయం కలిగించిన 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఆరు నెలల పాటు సస్పెండ్ చేశారు. వారు సభ నుంచి వెళ్లకపోవడంతో మార్షల్స్తో బలవంతంగా బయటకు పంపించారు. శుక్రవారం కర్ణాటక అసెంబ్లీని రెండు అంశాలు కుదిపేశాయి. కాంట్రాక్టు పనుల్లో ముస్లింలతో పాటు మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును సభలో ప్రవేశపెట్టారు. బీజేపీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించడంతో సభలో గందరగోళం చెలరేగింది. కాగా, తనపై హనీ ట్రాప్ జరిగిందని సహకార శాఖ మంత్రి కెఎన్ రాజన్న అసెంబ్లీలో ఆరోపించారు. కేంద్ర ప్రముఖులతో సహా 48 మంది వరకు రాజకీయ నేతలు హనీ ట్రాప్ బాధితులుగా ఉన్నారని అన్నారు. అయితే బ్లాక్మెయిల్, బలవంతపు వసూళ్లు జరుగుతున్నాయని బీజేపీ ఎమ్మెల్యేలు ప్రతిగా ఆరోపించారు. ఆధారాలు సూచించే సీడీలను చూపుతూ వెల్లోకి దూసుకెళ్లారు. వీటిపై దర్యాప్తు జరుపాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ గందరగోళం మధ్యే ఆర్థిక బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు. అయితే నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించినట్లుగా బీజేపీ ఎమ్మెల్యేలు పొరపాటుపడ్డారు. వెల్ వద్ద నిరసన చేస్తున్న వారు ఆ బిల్లు ప్రతులను చించివేశారు. స్పీకర్ యూటీ ఖాదర్ కుర్చీపైకి కాగితాలు విసిరేయడంతో సభలో గందరగోళం తలెత్తింది. కాగా, సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించడంతో 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఆరు నెలల పాటు అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. న్యాయ శాఖ మంత్రి హెచ్కే పాటిల్ ప్రవేశపెట్టిన ఈ బిల్లును సభ ఆమోదించింది. అయితే సస్పెండైన 18 మంది బీజేపీ సభ్యులు సభ నుంచి వెళ్లేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో మార్షల్స్ సహాయంతో వారిని బలవతంగా ఎత్తుకొని బయటకు తరలించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# వచ్చే ఏడాది ఇదేరోజుకి నక్సల్స్ని ఏరేస్తాం



**న్యూఢిల్లీ:** అంతర్గత భద్రత పటిష్టతకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, 2026 మార్చి 21వ తేదీ నాటికి దేశంలో పూర్తిగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్షా అన్నారు. జమ్మూకశ్మీర్లో తీవ్రవాదం, దేశంలో నక్సలిజంతో ఎదురవుతున్న సవాళ్లు, మాదకద్రవ్యాల బెడద, ఈశాన్య ప్రాంతంలోని సమస్యలపై కేంద్రం తీసుకుంటున్న చర్యలపై రాజ్యసభలో శుక్రవారంనాడు జరిగిన చర్చకు అమిత్షా సమాధానమిచ్చారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ హయాంలో నక్సల్స్ సమస్య నుంచి దేశానికి విముక్తి లభించనుందని చెప్పారు. 2026 మార్చి 21వ తేదీ నాటికి దేశాన్ని నక్సల్స్ బెడద నుంచి విముక్తి కల్పించడాన్ని తాము ఒక బాధ్యతగా తీసుకున్నామని చెప్పారు. నక్సలిజం ఒక రాజకీయ సమస్య మాత్రమేనని భావించే వారిని చూస్తే తనకు జాలి కలుగుతుందన్నారు.

"2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు గత ప్రభుత్వం నుంచి సంక్రమించిన అనేక సమస్యలు దేశాభివృద్ధికి అవరోధాలుగా నిలిచాయి. దాదాపు నాలుగు దశాబ్దాలుగా దేశంలో అభివృద్ధి ముదుకు సాగలేదు. వీటిలో జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదం, లెఫ్టిస్ట్ ఇన్సర్జెన్సీ, ఈశాన్య ప్రాంతంలో చొరబాట్లు వంటివి ఉన్నాయి. ఈ మూడు అంశాలతో 92,000 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మోదీ అధికారంలోకి వచ్చాక ఈ మూడింటి బెడద నిర్మూలించేందుకు చర్యలు చేపట్టింది" అని అమిత్షా అన్నారు. సరిహద్దులతో పాటు దేశ అంతర్గత భద్రతను పరిరక్షించేందుకు వేలాది మంది రాష్ట్ర పోలీసులు, కేంద్ర పారామిలటరీ జవాన్లు ఆత్మబలిదానాలు చేశారని, వారి సేవలు మరువలేనివని చెప్పారు.

**370 అధికరణ రద్దు తర్వాత..**

జమ్మూకశ్మీర్కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను కేంద్రం రద్దు చేసిన తర్వాత ఉగ్రవాదంతో యువకుల ప్రమేయం దాదాపు కనుమరుగైందని చెప్పారు. పదేళ్ల క్రితం టెర్రరిస్టులు మరణిస్తే వారిని కీర్తిస్తూ అంత్యక్రియల ఊరేగింపులు జరిగేవని, ఇప్పుడు టెర్రరిస్టులు హతమైతే వారిని అక్కడికక్కడే పూడ్చిపెడుతున్నారని వివరించారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు అనుభవిస్తూ వచ్చిన టెర్రరిస్టుల బంధువులను ఉద్యోగాల నుంచి తొలగించి గట్టి సందేశం ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు కశ్మీర్లో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, థియేటర్ల తెరిచి ఉంటున్నాయని, పెట్టుబడులు, స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య పెరిగిందని చెప్పారు. ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతానికి పైగా తగ్గాయని అమిత్షా చెప్పారు. జి-20 సదస్సు, ముహర్రం ఊరేగింపు జరిగినట్టు వివరించారు. 2019 నుంచి 2024 వరకూ జమ్మూకశ్మీర్లో 40,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని, 1.51 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించామని, ప్రోత్సాహకరమైన పారిశ్రామిక విధానంతో రూ.12,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, రూ.1.1 లక్షల కోట్లు విలువచేసే ఎంఓయూలపై సంతాకలు జరిగాయని అమిత్షా వివరించారు.

# అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలి



**న్యూఢిల్లీ:** కులగణన డిమాండ్ను లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అసమానత్వం, విపక్షపై నిజం నిగ్గుతేలాలంటే కులగణన కీలకమైన ముందడుగు అవుతుందని చెప్పారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ చైర్మన్, విద్యావేత్త సుఖ్దేవ్ థోరట్తో తాను ముఖాముఖీ జరిపిన ఒక వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పోస్ట్ చేశారు. "ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త, దళిత అంశాలపై నిపుణుడు, తెలంగాణలో కులగణనపై అధ్యయన కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ థోరట్తో సమగ్రమైన చర్చ జరిపాను. మహద్ సత్యాగహపైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో దళితులు జరుపుతున్న పోరాటంపైన చర్చించడం జరిగింది" అని రాహుల్ తెలిపారు. ఇది సమానత్వం, గౌరవానికి సంబంధించిన పోరాటమని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగుతోందని అన్నారు. అసమానత్వం, వివక్షపై నిజానిజాలు బయటపడాలంటే కులగణన అనేది కీలకమైన అడుగు అవుతుందని, దీనిని వ్యతిరేకిస్తున్నా వారు మాత్రం నిజాలు బయటపడరాదని కోరుకుంటున్నారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల ఇప్పటికీ అసంపూర్తిగానే మిలిగిపోయిందని, ఇది గతానికి చెందిన పోరాటం మాత్రమే కాదని, ఇప్పటికీ పోరాటం సాగుతోందని, పూర్తి శక్తియుక్తులతో అంతా కలిసి పోరాడాలని రాహుల్ అన్నారు.

**రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు**

రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ తప్పికొట్టింది. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ ఆశ్రితపక్షపాతం, ఫ్యూడల్ మనస్తత్వాన్ని చాటుతోందని ఆ పార్టీ నేత సీఆర్ కేశవన్ అన్నారు. ప్రజాజీవితంలో కఠోర శ్రమతో ఎంతో పేరు తెచ్చుకున్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నేతలను నిరంతరం అవమానపరచే చరిత్ర కాంగ్రెస్దని విమర్శించారు.

## 'ఇదేమీ చెత్త బుట్ట కాదు..
## మాకెందుకు ఆ జడ్జి?'



**న్యూఢిల్లీ:** భారీ అవినీతి ఆరోపణలతో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీం కోర్టు కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై సదరు హైకోర్టు బార్ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒక హైకోర్టులో అవినీతిని చేసిన జడ్జిని తమకెందుకు బదిలీ చేస్తున్నారంటూ ప్రశ్నించింది. అలహాబాద్ హైకోర్టుకు యశ్వంత్ వర్మను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాసింది అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్. 'సుప్రీంకోర్టు కొలిజీయం తీసుకున్న నిర్ణయం చాలా సీరియస్ అంశం. అలహాబాద్ హైకోర్టు ఏమైనా చెత్త బుట్టా.. ప్రస్తుతం యశ్వంత్ వర్మ అంశం చాలా తీవ్రమైనది. ప్రస్తుత పరిస్థితిపై విచారణ జరగాలి. అసలే అలహాబాద్ హైకోర్టుకు జడ్జిలు తక్కువగా ఉన్నారు. చాలా ఏళ్ల నుంచి అలహాలబాద్ హైకోర్టులో జడ్జిల కొరత తీవ్రంగా ఉంది. ఆ తరుణంలో అవినీతి మరకలు అంటుకున్న యశ్వంత్ సిన్హా మాకెందుకు? అంటూ సీజేఐకి రాసిన లేఖలో పేర్కొంది.

**రూ. 15 కోట్లు పైమాటే..?**

అయితే అగ్ని ప్రమాదంతో బయటపడిన జస్టిస్ యశ్వంత్ వర్మ కరెన్సీ కట్ల వ్యవహారం ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆ నోట్ల కట్టలు విలువ ఎంత ఉంటుందని ఇప్పటివరకూ అధికారంగా ప్రకటించకపోయినా, వాటి విలువ రూ. 15 కోట్లకు పైగా ఉంటుందని తెలుస్తోంది. నిజంగా ఒకవేళ ఆ నోట్ల కట్టల విలువ భారీ స్థాయిలో ఉంటే జడ్జి యశ్వంత్ వర్మ చిక్కుల్లో పడినట్లే. ఈ అంశంపై సీజఫై సంజీవ్ ఖన్నా తీవ్రంగా దృష్టి సారించినట్లు సమాచారం. మార్చి 14వ తేదీన జస్టిస్ వర్మ ఇంట్లో లేని సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో మంటలను ఆర్పడానికి వచ్చిన అగ్ని మాపక సిబ్బంది నోట్ల కట్టలు కనిపించాయి. ఈ సమాచారాన్ని పోలీసులకు తెలపడంతో సీజ్ చేసి ఉన్నతాధికారులకు అందించారు. ఈ వ్యహహారం కాస్తా ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. గతంలో అలహాబాద్ హైకోర్టు జడ్జిగా పని చేసిన అనుభవం ఉన్న యశ్వంత్ వర్మ.. బదిలీపై ఢిల్లీ హైకోర్టుకు వచ్చారు. తాజాగా నోట్ల కట్టల వ్యవహారం బయటపడటంతో వర్మ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటివరకూ యశ్వంత్ వర్మ స్పందించకపోవడంతో ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలకు మరింత బలం చేకూర్చున్నట్లే అవుతుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

## త్రిపురలో భాషా వివాదం..
## రోమన్ స్క్రిప్ట్ కోసం విద్యార్థులు డిమాండ్




**అగర్తలా:** ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో భాషా వివాదం చెలరేగింది. ఆ రాష్ట్ర అధికార భాషల్లో ఒకటైన కోక్బోరోక్కు రోమన్ లిపిని ఆమోదించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీ ప్రారంభమైన తొలి రోజున రాజధాని అగర్తలాలో ట్విప్రా స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో భారీగా నిరసన చేపట్టారు. అసెంబ్లీ, హైకోర్టు, విమానాశ్రానికి వెళ్లే ముఖ్య రహదారులను బ్లాక్ చేశారు. దశాబ్దాల నాటి తమ డిమాండ్ను నెరవేర్చాలని గిరిజన విద్యార్థుల సంస్థ టీఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. కాగా, వందలాది మంది టీఎస్ఎఫ్, యూత్ టిప్రా ఫెడరేషన్ (వైటీఎఫ్) కార్యకర్తలు రహదారుల్లోని కీలక కూడళ్ల వద్ద గుమిగూడారు. కోక్బోరోక్కు రోమన్ స్క్రిప్ట్ను అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ మేరకు ప్లకార్డులు ప్రదర్శించారు. మరోవైపు అధికారిక రికార్డులు, విద్యలో ప్రస్తుతం వినియోగిస్తున్న బెంగాలీ లిపి స్థానంలో రోమన్ లిపిని అమలు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నేత డిమాండ్ చేశారు. స్థానికంగా పెద్దదైన గిరిజన వర్గానికి చెందిన ఈ లిపి ప్రాధాన్యతను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాగా, విద్యార్థుల నిరసన వల్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అసెంబ్లీకి వెళ్లేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు నిరసన విరమించాలని పోలీసులు, భద్రతా సిబ్బంది సూచించారు. లేకపోతే చట్టపరంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు. అయితే తమ డిమాండ్ కోసం నిరసనను ఉధృతం చేస్తామని గిరిజన విద్యార్థి సంఘాలు స్పష్టం చేశాయి.

## ఆ తీర్పు ముమ్మాటికీ తప్పే!
## సుప్రీం కోర్టుకు కేంద్ర మంత్రి విజ్ఞప్తి



**న్యూఢిల్లీ:** అలహాబాద్ హైకోర్టు జడ్జి రామ్ మనోహర్ మిశ్రా ఇచ్చిన తీర్పు ఇప్పుడు దేశవ్యాప్త చర్చకు దారి తీసింది. మహిళలను అభ్యంతకరంగా తాకడం లైంగిక దాడి కిందని రాదంటూ ఓ మైనర్ బాలిక కేసులో ఆయన తీర్పు ఇవ్వడం తెలిసిందే. అయితే తీర్పు సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా ఉన్నాయని అంటున్నారు కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణ దేవి. అలహాబాద్ హైకోర్టు తీర్పు సమ్మతం కాదన్న మంత్రి అన్నపూర్ణ.. దానిని పరిశీలించాలని సుప్రీం కోర్టును కోరారు. అలాంటి తీర్పులతో సమాజంలోకి తప్పుడు సందేశం వెళ్లే అవకాశం ఉందని ఆమె వ్యాఖ్యానించారు.

**అసలేం జరిగిందంటే..?**

2021 నవంబరులో.. ఉత్తరప్రదేశ్లోని కసగంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన మైనర్ కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగివస్తోంది. అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు లిఫ్ట్ పేరిట ఆ బాలికను తమతో బైక్లపై తీసుకొచ్చారు. మార్గమధ్యంలో ఆ యువకులు అమ్మాయిపై అత్యాచారానికి యత్నించారు. ఆమెను అసభ్యంగా తాకుతూ వేధింపులకు గురిచేశారు. బాలిక అరుపులు విని అటుగా వెళు తున్నవారు రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న బాధితురాలి కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో నిందితులపై కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఇటీవల దీనిపై విచారణ జరిపిన జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళ ఛాతీని తాకినంత మాత్రాన.. పైజామా తాడు తెంపినంత మాత్రాన అత్యాచార యత్నం కిందకు రాదంటూ పేర్కొన్నారు. తద్వారా నిందితులు చేసిన నేరాలు పోక్సో చట్టంలోని సెక్షన్ 18, సెక్షన్ 376 కిందకు రావని చెబుతూనే.. అదే చట్టంలోని సెక్షన్ 9/10 (తీవ్రమైన లైంగిక వేధింపులు), సెక్షన్ 354-బి (మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి) కింద కేసులు నమోదు చేసి విచారించాలని ఆదేశించారాయన.

# బయట ప్రశ్నిస్తే జైళ్లకు.. లోపల ప్రశ్నిస్తే సస్పెండ్

-మొదటిపేజీ తరువాయి

మాంద్యమా? ఆత్మ విమర్శ చేసుకోండి. తెలంగాణకు మాత్రమే ఇది రావడానికి పరిపాలనా వైఫల్యమే. పక్క రాష్ట్రాలకు లేని ఆర్థిక మాంద్యం తెలంగాణకే ఎందుకొచ్చింది? ఈ తగ్గుదలకు కారణం ఆర్థిక మాంద్యం కాదు ఆలోచించుకోండి. నేను చాలా బాధగా చెబుతున్నాను. ముఖ్యమంత్రి ఇస్తున్న నినాదం తెలంగాణ రైజింగ్, బట్ వేర్ ఈజ్ ఇట్ రైజింగ్. జీఎస్టీ గ్రోత్ రేట్ డౌన్..స్టాంప్స్ రిజిస్ట్రేషన్ రెవెన్యూ డౌన్.. వెహికిల్ సేల్స్ డౌన్ అంటూ హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

ఆర్థిక క్షీణతకు అసలు కారణాలు ఇవే..

రీజన్ 1 %-% రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలోనేదివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాలా దివాలా అని దిక్కుమాలిన ప్రచారం చేయడం వల్ల పెట్టుబడులు రాలేదు.

రీజన్ 2- ప్రభుత్వం కొలువుదీరగానే ఫార్మా సిటీ రద్దు, ఎయిర్ పోర్టుకు మెట్రో రైలు రద్దు అనే నెగిటవ్ ప్రచారం.

రీజన్ 3-హైడ్రా పేరిట సాగించిన విధ్వంస కాండ -పేదల ఇండ్ల కూల్చివేతలు

రీజన్ 4- మూసీ ప్రక్షాళన పేరిట, బఫర్ జోన్ల పేరిట చేసిన హంగామా %-% సృష్టించిన భయానక వాతావరణం. పెట్టుబడులు రాలేదు, రియల్ ఎస్టేట్ పడిపోయింది.

రీజన్ 5- ఆర్ ఆర్ టాక్స్ లు

రీజన్ 6- సంక్షేమ పథకాల ద్వారా గ్రామాల వైపు సాగుతున్న ద్రవ్య ప్రవాహానికి అడ్డుకట్ట వేయడం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకూడా దెబ్బతిన్నది.

వీటితో పాటు రైతు బంధు ఇవ్వకపోవడం, పంట కొనుగోలు పూర్తిగాచేయకపోవడం, పింఛన్లు పెంచక పోవడం, ఉన్న పింఛన్లు రెండు నెలలు ఎగ్గొట్టడం, నీళ్లివ్వక పంటలను ఎండగొట్టడం, చెరువుల్లో చేప పిల్లలు వదలక పోవడం, గొర్రెల పంపిణీ నిలిపి వేయడం, గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వక పోవడం, ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు చెల్లించక పోవడం, రియల్ ఎస్టేట్ కుప్పకూలడం, ఇలాంటికారణాల వల్ల ప్రజల కొనుగోలు శక్తి క్రమంగా తగ్గుతూ, ఆర్థిక వృద్ధి వేగం మాంద్యం వైపు అడుగులు పడుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం గత బీఆర్ఎస్ పై దుష్ప్రచారం తప్పించుకుంటున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. “భట్టి గారు తన బడ్జెట్ ప్రసంగంలో.. నిజాలు ప్రచారంలో ఉండాలి, లేదంటే అబద్దం నిజంగా మారి రాష్ట్రాన్ని, దేశాన్నే కాదు ప్రపంచాన్ని కూడా నాశనం చేస్తుందని” చెప్పారు. నేను వారి మాటలతో నేను ఏకీభవిస్తున్నాను. “నువ్వు రోజూ అబద్దం ఆడితే, అది నిన్ను రేపు కూడా అబద్దం ఆడే దుస్థితికి తెస్తుంది” ఇది శ్రీశ్రీ గారు చెప్పిన మాట. మీరు అదే పనిగా చేస్తున్న అబద్దాలను పటాపంచలు చేసి సత్యాన్ని చెప్పదలుచుకున్నాను. పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ భద్రం అనేది నిజం, ఛిద్రమైందనేది అబద్ధం. ఆర్థిక వ్యవస్థ గాడితప్పిందనడం అబద్ధం, బలోపేతమైందన్నది నిజం. పదేండ్ల పాలనలో ఆర్థిక అరాచకత్వం అన్నది అబద్ధం.. ఆర్థిక స్థిరత్వం సాధించిందనేది అసలు నిజం. దివాలా తీసిందనేది అబద్ధం. దివ్యంగా ఉన్నదన్నది నిజం. కేసీఆర్ సంపద పెంచింది నిజం, ప్రజలకు పంచింది నిజం. 2013-14లో 4లక్షల 50వేలుగా ఉన్న జీఎస్డీపీ తొమ్మిదిన్నరేండ్లలో 15లక్షల కోట్లకు పెరిగింది. ఇది అక్షర సత్యం. మా పాలనలో 12శాతంగా ఉన్న జీఎస్డీపీ వృద్ధి రేటు, కాంగ్రెస్ ఏడాది పాలనలో 10శాతానికి తగ్గింది. 1లక్షా 24వేలుగా ఉన్న తలసరి ఆదాయం మా పదేళ్ల పాలనలో 3లక్షల 56వేలకు పెరిగింది. ఇది మీరు కూడా ఒప్పుకొని, చెప్పుకుంటున్న సత్యం. మా



పాలనలో 12.4శాతంగా ఉన్న తలసరి ఆదాయం వృద్ధి రేటు మీ పాలనలో 9.6శాతానికి తగ్గింది. 2014-15 లో62,306 కోట్లున్న ప్రభుత్వ వ్యయం,2023-24 నాటికి 2,31,825 కోట్లకుపెంచాం. అనగా నాలుగు రెట్లు పెంచినం. సంపద పెంచినం, పేదలకు పంచినం అనడానికి ఇది నిదర్శనం. సొంత ఆదాయ వనరుల వృద్ధిలో దేశంలోనే తెలంగాణనునంబర్ వన్ రాష్ట్రంగా నిలిపాం. మా పాలనలో గ్రోత్ రేట్ ఆకాశం వైపుచూస్తే, మీ పాలనలో పాతాళం వైపు చూస్తున్నది. దివాలా తీసింది రాష్ట్రం కాదు, మీ ఆలోచనలు దివాలా. మీరు అనుసరిస్తున్న విధానాలు దివాలా.మొత్తంగా మీ పరిపాలన దివాలా ఉంది. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దివాళా తీయలేదు అని హరీశ్‌రావు తెలిపారు.

**రేవంత్ రెడ్డిని ఎన్నుకున్న ఎర్రర్ కారణంగా.. టెర్రర్‌ను చూపిస్తున్నారు : హరీశ్‌రావు**

రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డిని ఎన్నుకున్న ఒకేఒక్క ఎర్రర్ కారణంగా.. టెర్రర్‌ను చవిచూపిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పాలనపై ప్రశ్నిస్తున్న వారి పట్ల ప్రభుత్వం అత్యంత దారుణంగా ప్రవర్తిస్తూ, జైళ్ల పాలు చేస్తుందని మండిపడ్డారు. అడుగడుగునా అణచివేతలు ఉన్నాయన్నారు హరీశ్‌రావు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

రాహుల్ గాంధీ మొహబ్బత్ క దుకాన్ అని దేశం అంతా తిరుగుతున్నడు. రేవంత్ పాలన నఫ్రత్ కా మకాన్ గా మారింది. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తదంటే జనం ఏమో అనుకున్నరు. ఎమర్జెన్సీ నాటి అణిచివేతలు, నిర్బంధాలు పునరావృతం అవుతాయని ఇప్పుడు స్పష్టమైంది. 7వ గ్యారెంటీగా ప్రజాస్వామ్య హక్కులు కల్పిస్తామని చెప్పారు. ఆరు గ్యారెంటీలకు ఏ గతి పట్టిందో, ఏడో గ్యారెంటీకి అంతకంటే అధ్వాన్నమైన గతి పట్టింది. ప్రశ్నిస్తే అరెస్టులా? నిరుద్యోగులు నిలదీస్తే లాఠీ చార్జీలా? మా భూముల్లో ఫార్మా చిచ్చు పెట్టవద్దన్నందుకు%ా% లంబాడీ బిడ్డలపై లాకప్ హింసలా? రైతు చేతులకు బేడీలు వేసి తీసుకు వస్తరా. ఇదేనా ప్రజా పాలన అంటే? ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు నిరసనలు చేసే హక్కు తొలగిస్తారా? ఎన్నికలకు ముందేమో ప్రజలారా స్వేచ్ఛగా పోరాడండి అన్ని వర్గాలను రెచ్చగొట్టారు, ఎన్నికలయ్యాక పోరాడే ప్రతి వారినీ చావగొడుతున్నారు. ఫిరాయింపులను నిలదీస్తే ఇండ్లపై దాడులు చేస్తారు. పసిపిల్లలు తమ పుస్తకాలు తీసుకోనివ్వకుండా ఇండ్లు కూలగొడుతారు. లైబ్రరీలో చొరబడి విద్యార్థుల వీపులు వాయగొడుతారు. శాసనసభ బయట ప్రశ్నిస్తే జైళ్లకు పంపిస్తారు. శాసనసభ లోపల ప్రశ్నిస్తే సస్పెండ్ చేసి బయటకు వెళ్లగొడుతుంది ఈ ప్రభుత్వం అంటూ హరీశ్‌రావు మండిపడ్డారు.

ఇక క్రైమ్ రేటు చూస్తే ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలే కొలమానం. ఈ రోజు రాష్ట్రంలో శాంతి భద్రతలు రోజు రోజుకీ దిగజారుతున్నాయి. ఈ ఏడాది క్రైం రేటు 24శాతం ఎక్కువగా నమోదైందని మీరు పెట్టుకున్న డీజీపీనే చెబుతున్నారని సభకు హరీశ్‌రావు తెలిపారు.

ఇగ రుణమాఫీ.. అదొక దారుణ విషాద గాథ : హరీశ్‌రావు

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నట్లు 100 శాతం రుణమాఫీ కాలేదని, ఇంకా చాలా మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. వాస్తవం ఏమిటంటే, రైతు ఇంటికి, బ్యాంకుకు మధ్య తిరుగుతూనే ఉన్నరు. రుణమాఫీ విషయంలో చివరకు రైతుకు మిగిలింది ఒడువని దు:ఖం, తీరని అప్పు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

ఇగ రుణమాఫీ అదొక దారుణ విషాద గాథ అని హరీశ్‌రావు పేర్కొన్నారు. స్టేట్ లెవల్ బ్యాంకర్ల మీటింగ్‌లో సంపూర్ణ రుణమాఫీకి కావాల్సింది. 49,500 వేల కోట్లుగా చెప్పారు. ఒక్క సంవత్సరం అవినీతి చేయకుండా కడుపు కట్టుకుంటే 41 వేల కోట్లు ఒక్క దెబ్బకు మాఫీ చేయొచ్చనిఆరోజు చెప్పారు. భట్టి విక్రమార్క గత బడ్జెట్ ప్రసంగంలో 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఈ బడ్జెట్ లోనేమో 20 వేల కోట్లు ఇచ్చాం అంటున్నరు. కానీ వాస్తవానికి అది 15, 16 వేల కోట్లు కూడాచేరలేదు. వాస్తవం ఏమిటంటే, రైతు ఇంటికి, బ్యాంకుకు మధ్య తిరుగుతూనే ఉన్నరు. చివరకు రైతుకు మిగిలింది ఒడువని దు:ఖం, తీరని అప్పు అని హరీశ్‌రావు అన్నారు. అధ్యక్షా ఇంకా బాగా అర్థం కావాలంటే నా సిద్దిపేట నియోజకవర్గంలో పరిస్థితే ఉదాహరణగా చెబుతా%ా% బ్యాంకుల్లో అప్పు తీసుకున్న రైతులు 43,363 మంది. రుణమాఫీ అయ్యింది కేవలం 20,514 మంది. రుణమాఫీ కాని రైతులు 22,849. అంటే ఫైనల్ గా రుణమాఫీ అయిన రైతుల సంఖ్య తక్కువ, రుణమాఫీ కాని రైతుల సంఖ్యేఎక్కువ. ఇందులో 2లక్షల లోపు కానివారు 10,212 ఉండటం గమనార్హం. ప్లీజ్ నోట్ దిస్ పాయింట్. రెండు లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న వారు మీదున్నది కట్టండి. మిగతాది మాఫీ చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆయన మాటలునమ్మి చాలా మంది రైతులుఅప్పు తెచ్చి పైసలు కట్టిన్రు అధ్యక్షా. మా నియోజకవర్గవంలోనిగుర్రాలగొంది గ్రామంలో దమ్మర్ పల్లి శ్రీనివాస్ రెడ్డి అనే రైతు యూబిఐ బ్యాంకులో ఆగస్టు 30, 2024 నాడు రెండు లక్షల మీదున్న 50వేలు కట్టిండు. నారాయణ రావు పేటకు చెందిన జి సత్తి రెడ్డి అనే రైతు 2.60లక్షల రుణం ఉంటే, మిత్తితో కలిపి యూబిఐ బ్యాంకులో మీద 76 వేలు కట్టిండు. బంజేరుపల్లికి చెందిన మరో రైతు అక్తర్ ఖుస్రో 2 లక్షల 600 అప్పు ఉంటే, మిత్తితో కలిపి మీదున్న 10 వేలు కట్టిండు. వారికి ఈరోజు వరకు కూడా రుణమాఫీ కాలేదు, అప్పులే మీద పడ్డయి. ఇట్లాంటి ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి అధ్యక్షా అని హరీశ్‌రావు తెలిపారు. దయచేసి చేతులు జోడించి ప్రార్థిస్తున్నా.. ఈరోజుకూ వారికి రుణమఫీ కాలేదు, ఎప్పుడు చేస్తారో చెప్పడం లేదు. ఇంత చర్చ ఎందుకు భట్టి గారు.. మీ మధిరకు పోదామా? లేదా మా సిద్దిపేటకు వస్తారా? ఈ రాష్ట్రంలో ఏ ఊరుకు పోదామోమీరే చెప్పండి. సంపూర్ణ రుణమాఫీ జరిగి ఉంటే క్షమాపణలు చెప్పడానికి నేను సిద్దం? మీరు సిద్దంగా ఉన్నారా? ఒక్క సంవత్సరం కడుపు కట్టుకుంటే రుణమాఫీ అవుతుందన్నారు. ఇవాళ కడుపు కట్టుకోనిది ఎవరో, అవినీతికి పాల్పడిందెవరో తెలుస్తున్నది అధ్యక్షా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## తెలంగాణ పరువు తీసిందెవరు?



-మొదటిపేజీ తరువాయి

సభ్యులు లేరు. మహిళలు పొదుపు చేసుకున్న రూ.1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు. పావలా వడ్డీ ఇవ్వలేదు. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే.. రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారు” అంటూ సీతక్క ప్రశ్నించారు. “మేము పంట కాలువలు మూసివేసినట్లుగా బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏలోనే కరప్షన్ ఉంది. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు?. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు. బీఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మీరు బంపర్ మెజారిటీతో అధికారంలోకి రాలేదు. మీరు మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాము. పదేళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారు?” అంటూ సీతక్క నిలదీశారు. “ప్రజలకు ఇళ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టుగా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారు.. వారి పేరు పథకాలకు పెడితే ఎందుకంత కడుపు మంట?, మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు. రాష్ట్రం పరువు తీసింది మీరే.. తప్పుడు ప్రచారం చేయొద్దు. ఎఫ్ఆర్బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది” అని సీతక్క హితవు పలికారు.

## సీఎం రేవంత్‌రెడ్డితో హరీష్‌రావు భేటీ

-మొదటిపేజీ తరువాయి

తమ నియోజకవర్గంలో ఉన్న సమస్య కోసం సీఎం దగ్గరకు వెళ్లామని పేర్కొన్నారు. “మేము వెళ్లేసరికి సీఎం రూమ్ నిండా మంది ఉన్నారు. 15 నిమిషాల పాటు సీఎంతో ఏమీ మాట్లాడలేదు. పద్మారావు నియోజకవర్గంలో కేసీఆర్ మంజూరు చేసిన హై స్కూల్, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలని సీఎం కోరాం. సీఎం వెంటనే వేం నరేందర్ రెడ్డికి ఆ పేపర్ ఇచ్చి చేయమని చెప్పారు”అని పద్మారావు తెలిపారు. పద్మారావు రమ్మన్నారని తాను కూడా వెళ్లినట్లు హరీష్‌రావు పేర్కొన్నారు. డీలిమిటేషన్ పై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో పెట్టిన మీటింగ్‌ను బహిష్కరించాం. చెన్నైలో జరిగే మీటింగ్ కాంగ్రెస్ ఆర్గనైజ్ చేయట్లేదు. డీఎంకే వాళ్ళు పిలిచారని మేము వెళ్తున్నాం. డీఎంకే మాకు ఫ్రెండ్లీ పార్టీ. ఘోష్ కమిటీ నివేదిక గురించి నాకు తెలియదు” అని హరీష్‌రావు చెప్పారు. కాగా, అంతకు ముందు.. సీఎం రేవంత్‌ను మల్లారెడ్డి కుటుంబ సభ్యులు కలిశారు. మెడికల్ కళాశాల సీట్ల పెంపు కోసం సీఎంను కలిసినట్లు మర్రి రాజశేఖరరెడ్డి చెప్పారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి చెన్నై బయలుదేరారు. తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన డీలిమినేషన్‌పై రేపు(శనివారం) చెన్నైలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ అఖిలపక్ష సమావేశానికి రేవంత్ హాజరుకానున్నారు.

## తెలంగాణలో భారీ వర్షం.. వడగళ్ల వాన

**కరీంనగర్:** తెలంగాణలోని పలు జిల్లాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడ్డారు. మధ్యాహ్నం వరకు ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడగా.. సాయంత్రం కురిసిన వర్షంతో ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదైన ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలోనే ఈ అకాల వర్షాలు కురిశాయి. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల్లో వడగండ్లు పడ్డాయి. ధర్మపురి మండలంలో ఈదురుగాలులతో కూడిన వానకురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నేరేళ్ల, తుమ్మేనాల, ధర్మపురి, తిమ్మాపూర్‌తో పాటు పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలోనూ భారీ వర్షం పడింది. భారీ వర్షాలు పడటంతో రైతులకు కొంతమేర నష్టం కలిగింది.

తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. మార్చి 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వర్షాల కారణంగా.. వేడి తీవ్రతతో పాటు వడగాలులు సైతం తగ్గే అవకాశాలు ఉన్నాయి. దీంతో రెండు రోజుల పాటు ప్రజలకు వడగాలుల నుంచి ఉపశమనం పొందనున్నారు

## తక్కువ వడ్డీకే రుణాలివ్వండి

-మొదటిపేజీ తరువాయి

స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామ పంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు ఛైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతోపాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## పరారీలో సెలబ్రిటీలు..

-మొదటిపేజీ తరువాయి



యాప్స్ గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, ప్రమోటర్లను నిందితులుగా చేర్చనున్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ కేసులపై పోలీస్‌శాఖ లీగల్ ఒపీనియన్‌కు వెళ్లబోతుంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కి మాత్రమే ప్రకటనలు చేశామంటున్నారు విజయ్, రానా. అయితే సెలబ్రిటీల నుంచి కీలక అంశాలు రాబట్టిన పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులపైన ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్ చేశారు. మరో 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు ఇచ్చారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు తెలంగాణలో యాక్సెస్ కాకుండా. జియో-ఫెన్సింగ్ టెక్నాలజీతో %ు+జూదీ% చర్యలు తీసుకుంటోంది. కాగా బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే విష్ణుప్రియ, రీతూచౌదరి, తేస్టీ తేజ, కిరణ్‌గౌడ్‌లను పోలీసులు విచారించారు. శ్యామల, అజయ్ సన్నీ, సుప్రీత, సన్నీ సుధీర్‌లను విచారణ కోసం సంప్రదించగా వారి ఫోన్లు స్విచాఫ్ వచ్చినట్లు సమాచారం. అలాగే మరికొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. విచారణ భయంతో హర్షసాయి, ఇమ్రాన్, భయ్యా సన్నీయాదవ్‌లు పరారీలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌తో సినీనటులు, ఇన్‌ఫ్లూయెన్సర్లు భారీగా లబ్ధి పొందారని, అసలు వారికి ఏయే మార్గాల్లో డబ్బు వచ్చిందని పోలీసులు ఆరా తీస్తున్నారు.

## బెట్టింగ్ యాప్స్‌పై పోలీసుల స్పెషల్ ఫోకస్..

# వారికి చుక్కలే..

**హైదరాబాద్:** బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బెట్టింగ్ యాప్స్ కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన వారి వివరాలను తెలంగాణ పోలీసులు సేకరిస్తున్నారు. ఇక, ఒక్కొక్కటిగా బెట్టింగ్‌లకు సంబంధించిన విషాదాలు వెలుగు చూస్తు?న్నాయి. ఏడాదిలో తెలంగాణలో బెట్టింగ్‌కు 25 మందికిపైగా బలయ్యారు. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లో డబ్బు పోగొట్టుకుని యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారు. హైదరాబాద్‌లోనే ఎనిమిది మందికిపైగా ఆత్మహత్య ఘటనలు చోటుచేసుకున్నాయి. 2022 నుంచి ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని ఆత్మహత్యలు పెరిగాయని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే ఆత్మహత్యకు పాల్పడిన వారి కేసులను పోలీసులు వెలికి తీస్తున్నారు. అలాగే, బెట్టింగ్ యాప్స్‌ను గుర్తించే పనిలో పోలీసులు బిజీగా ఉన్నారు. నిర్వాహకులు, ప్రమోటర్లను పోలీసులు నిందితులుగా చేర్చారు. యాప్స్ ప్రమోషన్స్‌తో.. భారీగా లబ్ధి పొందిన సినీనటులు, ఇన్‌ఫ్లూయెన్సర్లుకు సదరు బెట్టింగ్ యాప్స్ కంపెనీల నుంచి ఏ విధంగా డబ్బులు అందాయి, ఏయే మార్గాల్లో ఈ డబ్బులు ప్రమోటర్లు తీసుకున్నారనే కోణంలో.. వారి బ్యాంకు లావాదేవీలపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. కేసులు నమోదైన వారి సన్నిహితులు, కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలపై కూడా పోలీసులు దృష్టి సారించారు. మరోవైపు.. బెట్టింగ్ యాప్స్ ద్వారా డబ్బులు పోగొట్టుకున్న వారు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. బెట్టింగ్ యాప్ ద్వారా 80 లక్షలు పోగొట్టుకున్న నెల్లూరుకు చెందిన రాంబాబు అనే బాధితుడు తాజాగా కీలక విషయాలను వెల్లడించారు. పంజాగుట్ట పోలీసులు కేసులు నమోదు చేయడంతో నెల్లూరు నుంచి నెల్లూరు నుంచి ఆవేదన చెప్పుకున్నాడు. ఈ సందర్భంగా







బాధితుడు రాంబాబు మాట్లాడుతూ.. ‘హీరోల ప్రమోషన్ చూసే నష్టపోయాను. నేను బెట్టింగ్ యాప్ లో పాల్గొని తప్పు చేశాను. నాకు ఏ శిక్ష పడినా పర్వాలేదు. బెట్టింగ్ యాప్స్ ప్రమోటర్లకు శిక్ష వేయాల్సిందే. అప్పుల వాళ్లు ఊళ్లోకి రానివ్వట్లేదు. ఫోన్ నెంబర్ మార్చుకొని పిచ్చోడిలా తిరుగుతున్నాను. ఐపీఎస్ అధికారి సజ్జనార్ చొరవ తీసుకోవడంతో బెట్టింగ్ యాప్‌ల బాగోతం బయటకు వచ్చింది. బెట్టింగ్ యాప్ బాధితులు దేశవ్యాప్తంగా ఉన్నారు. అమాయకులు కోట్ల రూపాయలు పోగొట్టుకున్నారు. వచ్చే రోజుల్లో రాజకీయ పార్టీలు బెట్టింగ్ యాప్‌లను నిషేధిస్తామని మేనిఫెస్టోలో పెట్టే రోజులు వస్తాయి’ అని వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసిన కేసులో టీవీ యాంకర్ విష్ణుప్రియ, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ రీతూచౌదరిలను పంజాగుట్ట పోలీసులు గురువారం సుదీర్ఘంగా విచారించారు. విష్ణుప్రియను 11 గంటల పాటు విచారించగా.. రీతూచౌదరి విచారణ ఐదున్నర గంటలకుపైగా కొనసాగింది. తొలుత ఇద్దరినీ వేర్వేరుగా.. అనంతరం కలిపి ప్రశ్నించారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. మూడు యాప్‌లకు ప్రచారం చేశానని విష్ణుప్రియ అంగీకరించినట్లు తెలిసింది.

# పదో తరగతి పరీక్ష ప్రారంభం రోజునే గందరగోళం




**అధికారుల నిర్లక్ష్యంతో తారుమారైన ప్రశ్నాపత్రం**
**రెండు గంటలు ఆలస్యంగా పరీక్ష ప్రారంభం**

**మంచిర్యాల,మార్చి21(సూర్య రేఖ)** తెలంగాణలో పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యంతో తెలుగు పేపర్ కు బదులుగా హిందీ ప్రశ్నాపత్రం ఇచ్చిన ఘటన మంచిర్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. ఇన్విజిలేటర్లు ఒక ప్రశ్నాపత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రం ఇవ్వడంతో విద్యార్థులు కంగారుపడ్డారు.తెలుగు పరీక్ష అని చదువుకొని వస్తే ప్రశ్నాపత్రం హిందీ పేపర్ ఇవ్వడంతో అవాక్కయ్యారు.ఈ విషయాన్ని అక్కడి అధికారులకు తెలియజేయడంతో జరిగిన తప్పిదాన్ని గుర్తించారు.వెంటనే మరో పేపర్ తెప్పించి పరీక్ష రాయించారు.దీంతో పరీక్ష రెండు గంటలు ఆలస్యంగా మొదలైంది.మంచిర్యాల ఆర్.బి.హెచ్.వి. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలలో శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది.ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు.పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చున్నారు.పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యాయి. అక్కడి ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు.ఏంటిది అంటూ ఒకింత భయాందోళనకు గురై ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్ రావడంతో విషయాన్ని ఇన్విజిలేటర్లకు చేరవేశారు.హైరానా పడిన అధికారులు అప్రమత్తమై జిల్లా విద్యాశాఖ అధికారికి విషయాలు తెలిపారు.హుటాహుటిన అధికారులు అక్కడ చేరుకొని సరిచేసిన పరీక్ష పేపర్ను విద్యార్థులకు ఇచ్చారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కావలసిన పరీక్ష 11.30 ప్రారంభమైంది.హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు.

**ఘటనపై ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్...**

తొలి రోజే విధుల్లో నిర్లక్ష్యం వహించిన పరీక్షా కేంద్రం ముఖ్య పర్యవేక్షకులు మీర్ సప్టర్ అలీఖాన్,శాఖ అధికారి ఎన్ ఆర్ పద్మజలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సస్పెండ్ చేశారు.ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడం చిన్న విషయం కాదని మండిపడ్డారు.వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. 10 వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీరు,విద్యుత్ సరఫరా,ఆర్టీసి బస్సులు, ప్రశ్నా,జవాబు పత్రాల రవాణా,బందోబస్తు,పారిశుధ్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్షల మొదటి రోజు 9 వేల 183 మంది హాజరుకావాలసి ఉండగా 9 వేల 163 మంది విద్యార్థినీ,విద్యార్థులు హాజరయ్యారని, ఒకసారి అనుత్తీర్ణులైన వారు 6 మంది హాజరు కావలసి ఉండగా ఇద్దరు హాజరయ్యారని,99.74 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని తెలిపారు.మొదటి రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష 2 గంటల ఆలస్యంగా ప్రారంభమైందని తెలిపారు.రోజు వారిగా, ప్రశ్నాపత్రాల సెట్ల వారిగా పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాలను బందోబస్తు మధ్య ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలకు తరలించడం జరుగుతుందని, ఆఖరి నిమిషం వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునే ప్రశ్నాపత్రాల వివరాలు ఎవరికి తెలియదని తెలిపారు. మంచిర్యాల పోలీస్ స్టేషన్ నుండి స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించవలసి ఉంటుందని,ఈ క్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం-03015 కు తరలించే ట్రంక్ బాక్సులో రెండవ రోజు పరీక్ష సంబంధించిన ప్రశ్నాపత్రాలు ఉన్నాయని గమనించి,పరీక్షా కేంద్రానికి రావలసిన ప్రశ్నాపత్రాలు బాక్సును వెతకడంలో 1.30 గంటల సమయం పట్టిందని, ఉన్నతాధికారుల అనుమతి పొంది,పరీక్షా కేంద్రానికి తరలించి విద్యార్థులకు ప్రశ్నాపత్రాలను అందించడంలో మొత్తం 2 గంటల ఆలస్యం జరిగిందని,విద్యార్థులు పరీక్ష వ్రాసేందుకు ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు నిబంధనల ప్రకారం 3 గంటల సమయం ఇవ్వడం జరిగిందని,2 గంటల ఆలస్యంగా పరీక్ష ప్రారంభమైనందున విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరిగిందని తెలిపారు.ట్రంక్ బాక్సో గుర్తించి రెండవ రోజు పరీక్ష ప్రశ్నాపత్రాలను తెరువలేదని,రాష్ట్ర ప్రభుత్వ సీల్తో పోలీస్టేషన్లో అలాగే భద్రపర్చబడి ఉందని తెలిపారు.సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని,ఒక ప్రశ్నాపత్రానికి బదులు మరొక ప్రశ్నాపత్రం ఇచ్చారని,పేపర్ లీక్ అయింది అంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తెలిపారు.తల్లిదండ్రులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పరీక్షా కేంద్రంలోని ఒక సెంటర్లో మాత్రమే రెండు గంటలు పేపర్ ఆలస్యంగా ఇచ్చారని కలెక్టర్ తెలిపారు.ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**సజావుగా పదవ తరగతి పరీక్షలు..**




**రాజేంద్రనగర్,మార్చి 21** పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు.శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరీక్ష నిర్వాహణ సరళిని పరిశీలించారు.ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు,మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.వేసవి కాలం కావడంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్ఫోన్లను అనుమతించరాదని అన్నారు.పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా,ఫ్యాన్లు,తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు.ఎలాంటి మాల్ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. మెయిన్ గేట్ వద్ద విద్యార్థులను,విద్యార్థినిలను వేరువేరుగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపాలని పోలీసులకు సూచించారు.పరీక్షా కేంద్రంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని చీఫ్ సూపర్డెంట్ ను కలెక్టర్ ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు,పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల విద్యార్థులకు క్షయ వ్యాధిపై క్విజ్ కాంపిటీషన్

**జగిత్యాల :** మార్చి 24 వ జరిగే ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక గవర్నమెంట్ మెడికల్ కళాశాల విద్యార్థులకు క్షయ వ్యాధి పై క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, జిల్లా క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చన విద్యార్థులకు క్షయ వ్యాధి, లక్షణాలు అది వ్యాపించే విధానం, బ్యాక్టీరియాను పరీక్షించే విధానాల గురించి, చికిత్సల రకాలు డ్రగ్ సెన్సిటివ్ టిబి, డ్రగ్ రెసిస్టెన్స్ టీబి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ క్షయ వ్యాధిపై అవగాహన పెంచుకొని ప్రజలలో, కుటుంబ సభ్యులలో అవగాహన కల్పించాలని, ఎవరికైనా లక్షణాలు కనిపించినట్లయితే ఆసుపత్రికి పంపించి చికిత్స తీసుకునే విధంగా తోడ్పాటు నందించాలని సూచించారు. ఆనంతరం తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్లైన డాక్టర్ నీతూ, డాక్టర్ సుమలత, డాక్టర్ పవన్, డాక్టర్ ప్రవీణ్ విద్యార్థులను 10 గ్రూపులుగా విభజించి క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఇందులో విజేతలైన వారికి మార్చి 24 నాడు జరిగే వరల్డ్ టీబీ డే కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, టీబి,లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, జి జి హెచ్ ఇంచార్జ్ సూపర్నెంట్ డాక్టర్ సుమన్, వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్, ఎమ్మెస్ డబ్ల్యూ తుంగూరి వెంకటేషం,హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ ,తరాల శంకర్ ,డిపిపిఎం హరీష్ ,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వ వసు సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించిన హర్యాన గవర్నర్

**సికింద్రాబాద్ :** విశ్వ వసు నామ సంవత్సర తెలుగు పంచాంగాన్ని హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ఆవిష్కరించారు. సికింద్రాబాద్ లోని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంచాంగం ఆవిష్కరించడంతోపాటు తక్షణ సహాయం రక్షణ కవచం పేరుతో ఆపదలో ఉన్న వారిని ఆదుకునే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఉగాది నేపథ్యంలో తెలుగు సంవత్సరాది నూతన పంచాంగాన్ని ముందస్తుగా ఆవిష్కరించినట్లు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా సాగుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. మానవతా దృక్పథంతో పేద ప్రజలను ఆదుకోవాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. ప్రధానంగా విద్య వైద్యం లాంటి ఖర్చుతో కూడుకున్న విషయాలపై స్పష్టమైన వైఖరితో సేవ చేస్తున్న తీరు గొప్పదని కొనియాడారు. తక్షణ సహాయం రక్షణ కవచం అనే నామకరణం తనకెంతో నచ్చిందని, ఇలాంటి కార్యక్రమాలు మునుముందు మరిన్ని చేపట్టి ప్రజాసేవలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వికసితభారతల లక్ష్యంతో నరేంద్ర మోడీ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకొని దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. సేవ చేసే దృక్పథం మహిళల్లో ఎక్కువగా ఉంటుందని మహిళలకు గౌరవం దక్కితే సమాజం సరైన పద్ధతిలో ముందుకు సాగుతుందని అన్నారు.

## కళాభారతిలో ఆర్గానిక్ వేస్టు మేనేజ్మెంట్ ప్రదర్శన

**కరీంనగర్ :** కళాభారతిలో ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీస్ ప్రదర్శనను శుక్రవారం ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటి నుండి వెలువడే ఆహార వ్యర్థాలు తడి పొడి చెత్తను ఎరువుగా మార్చే యంత్రాలు, పరికరాలను ఇక్కడ ప్రదర్శించారు. వివిధ రాష్ట్రాల నుండి, హైదరాబాద్ నుండి వచ్చిన వివిధ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చెత్తను ఎరువుగా మార్చే పరికరాల గురించి వివరించారు. జిల్లా కలెక్టర్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి ఈ ప్రదర్శనకు హాజరయ్యారు. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. పి.పి.టి ప్రదర్శనను లైవ్ డెమోను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి అపార్ట్మెంట్ల నుండి వెలువడే ఆహార వ్యర్థాల ద్వారా చిన్న పరికరాలతో ఎటువంటి ఖర్చు లేకుండా చెత్తను ఎరువుగా మార్చవచ్చని అన్నారు. వచ్చిన ఎరువును మొక్కల సంరక్షణకు వినియోగించుకోవచ్చని, తద్వారా ప్రకృతిని సంరక్షించిన వారమవుతామని అన్నారు. వివిధ ప్రాంతాల్లో చెత్తను ఎరువుగా మారుస్తున్న పలు స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పేయి పాల్గొన్నారు.

## ఓటమి గెలుపులకు ఆటలే మూలం





**ప్రతినిత్యం ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యం మనోఉల్లాసం**
**రామాయపేట సీఐ రాజా వెంకట గౌడ్,ఎన్ వైకే ఆధ్వర్యంలో ముగిసిన మై భారత్ యువవోచ్చవ్ యువకేల్ కార్యక్రమం**
**ఫుట్బాల్ జాతీయ క్రీడాకారునికి రాష్ట్ర స్థాయి క్రీడాకారునికి సన్మానం**
**క్రీడాకారులకు వివిధ పోటీలలో బహుమతులు**
**పీడ సర్వీసుల శాఖ ధృవపత్రాలు అందజేత**

**రామాయంపేట,మార్చి21(సూర్య రేఖ)** గత మూడు రోజులుగా రామాయంపేట హై స్కూల్ మైదానంలో ఎన్వైకే సిద్దిపేట వారి ఆధ్వర్యంలో స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ నిర్వహించిన వాలీబాల్ కబడ్డీ ఫుట్బాల్ సెటిల్ బ్యాట్మెంటన్ పోటీలో విజేతలకు బహుమతి ప్రధానం కేంద్ర క్రీడలు యువజన సర్వీస్ల శాఖ ధ్రువపత్రాలు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామాయంపేట సిఐ రాజా వెంకట గౌడ్ పాల్గొని విద్యార్థులకు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గెలుపు ఓటములను తట్టుకునే శక్తిని ఆటలే నిర్వహిస్తా యన్నారు. క్రీడాకారులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటూ ఉల్లాసంగా ఉండడానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అందుకోసం విద్యార్థులు యువకులు అన్ని వయసుల వారు ప్రతిరోజు క్రీడలు ఆడాలని ఆయన కోరారు.జీవితంలో ధైర్యంగా వెళ్లడానికి మానసిక స్థిరత్వానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఆటలు ఆడి మధ్యలో కొనసాగించలేకపోవడం ఆగిపోవడం మంచిది కాదన్నారు. ఒకసారి విజయం లభించుకున్న మరొకసారి తమ సొంతమవుతుందని ఆయన అన్నారు.జీవిత పాఠాలు నేర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని మైదానం లో ప్రతిరోజు తమకు వచ్చిన ఆటలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ. స్వతంత్రం వచ్చిన తర్వాత యువతను సన్మార్గంలో పెట్టి యువ నాయకునిగా యువకుల్లో స్ఫూర్తిని చైతన్యాన్ని ఏర్పరచడానికి అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఒక సంఘటనను ఏర్పాటు చేశారన్నారు.అదే నెహ్రూ యువత కేంద్రం పేరుమీద ఇప్పటివరకు 60 సంవత్సరాల నుండి యువజనులకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని గ్రామాల్లో చైతన్యంగా ఉండి గ్రామాభివృద్ధి సామాజికపరంగా ముందుకు వెళ్లడానికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అందుకే అనేక అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అండ్ యూత్ 40 సంవత్సరాలుగా ఎన్ వైకే భాగస్వామ్యంగా పనిచేస్తుందన్నారు.ఇప్పుడు కూడా క్రీడలను నిర్వహించడం పూర్తి కలిగించే అనేక కార్యక్రమాలను సామాజిక కార్యక్రమాలు చేపట్టి జిల్లా స్థాయిలో అనేక యువజన సంఘాలకు ప్రోత్సాహంగా కొత్త విభజన సంఘాలను కూడా నిర్మించడానికి తోడ్పడిందన్నారు. రామాయంపేట యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ నుండి శిక్షణ పొందిన బుల్లెట్ శరత్ చంద్ర 3 జాతీయ ఫుట్బాల్ పోటీల్లో పాల్గొనడం అతనికి,బాలుర పాఠశాల నుండి యువ జ్యోతి శిక్షణలో భాను మనోహర్ అండర్ ప్రోటీన్ రాష్ట్రస్థాయి పోటీలు పాల్గొన్న వారికి సిఐ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాలీబాల్ విజేతలు వెంకట్రావుపల్లి రెండో స్థానంలో మదూర్ బాలికల కబడ్డీ మంజీరా విద్యాలయం ఫుట్బాల్లో యువ జ్యోతి స్పోర్ట్స్ క్లబ్ బాలుర కబడ్డీలో సుతార్ పల్లి గెలుపొందాయి.సెటిల్ బ్యాట్మెంటన్ బాలికలు బాలురు పెద్ద ఎత్తున పాల్గొని బహుమతులు పొందారు.

# నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు..

**బెల్లంపల్లి రూరల్ సీఐ,అఫ్జలుద్దీన్**




**బెల్లంపల్లి,మార్చి 21 (సూర్యరేఖ)** బెల్లంపల్లిలో గతంలో నకిలీ పత్తి విత్తనాల కేసులులో ఉన్న అనుమానితుల ఇళ్ళలో శుక్రవారం రూరల్ సీఐ అఫ్జలుద్దీన్,నెన్నేల ఎస్ఐ ప్రసాద్,పోలీస్ సిబ్బంది అందరూ నెన్నేల పోలీస్ స్టేషన్ పరిధిలో సోదాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు అయితే వారి మీద కఠిన చర్యలు తీసుకోవడును జరుగుతుందని, ప్రజలు ఎవరు ఈ నకిలీ పత్తి విత్తనాలు వాడరాదు అని వాటి వాడకం వల్ల భూమి సారం తగ్గి పర్యావరణానికి హాని కలుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్ఐ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ బస్తీ దవఖానాను ఆకస్మిక తనిఖీ చేసిన ఎల్బీనగర్ జోనల్ జిల్లా వైద్యాధికారి




**ఉప్పల్,మార్చి 21 (సూర్యరేఖ)** హెచ్.బి.కాలనీలోని రాజీవ్ నగర్ బస్తీ దవఖానాను నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ జోనల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్.గీత,ఎన్ హెచ్ యుఎం మేడ్చల్ మల్కాజగిరి జిల్లా ప్రోగ్రామ్స్ ఆఫీసర్,లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.బస్తీ దవఖానలో అందిస్తున్న సేవల గురించి వైద్యాధికారి డాక్టర్.శ్రావణ కౌముదిని అడిగి,వారు అందిస్తున్న సేవలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.రోగులకు సకాలంలో అందుబాటులో ఉండాలని సమయ పాలన పాటించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.అన్ని మందులు అందుబాటులో ఉంచాలని,ఎప్పటికప్పుడు మందుల స్టాక్ తనిఖీ చేసుకొని మందులు కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. తెలంగాణ డైగ్నోస్టిక్స్ ద్వారా అన్ని రక్త పరీక్షలు అర్హులైన వారికి చేయాలని వెంటనే తగిన వ్యాధి నిర్ధారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఉగాది,రంజాన్ పండగ శుభాకాంక్షల ఆఫర్స్..




**ఫార్చ్యూన్ టయోటా కార్స్ గ్రామీణ మహోత్సవం ..**

**తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి**

**తుర్కయంజాల్,మార్చి 21( సూర్యరేఖ)** ఉగాది,రంజాన్ పండగ సందర్భంగా ఆఫర్లో ఫార్చ్యూన్ టయోటా కార్స్ గ్రామీణ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. నాగార్జునకాలనీ, రాగన్నగూడలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రక్కన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా షేర్ గూడ,నాగారం ఫార్చ్యూన్,టయోటా,షోరూం బ్రాంచ్ జనరల్ మేనేజర్ మధుసూదన్ మాట్లాడుతూ...ఇందులో కొత్త కార్ డిస్ప్లే గ్లాంజా, టైసర్, రూమియన్, హైర్డర్, ఇన్నోవా, ఎక్స్ఛేంజ్ మేళా, సర్వీస్ క్యాంపు ఉంటుందని వారు అన్నారు. ఈ రెండు రోజులలో స్పాట్ బుకింగ్ ఆఫర్లో కస్టమర్లు రూ.1.40 వేలు ప్రయోజనాలను పొందవచ్చని, స్పాట్ బుకింగ్ చేసుకున్న వారు అదనంగా పదివేల రూపాయలు డిస్కౌంట్ పొందుతారని వారన్నారు. టయోటా కార్ల ఎక్స్షోరూమ్ ధర రూ.6.86 లక్షల నుండి ప్రారంభమవు తుంది.కార్ల కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్,టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్,సీనియర్ నాయకులు,కుంట గోపాల్ రెడ్డి,ధనరాజ్ గౌడ్,పుల్లగుర్రం విజయానంద రెడ్డి,మేతరి దర్శన్,ఫార్చ్యూన్ టయోటా వైస్ ప్రెసిడెంట్ రమణ,జనరల్ మేనేజర్ మధుసూదన్, మార్కెటింగ్ హెడ్ శైలేందర్, మార్కెటింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ఫోన్ నెంబర్లు 8886017222,7799496000 లలో సంప్రదించాలని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ చిల్కానగర్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా డప్పు దత్తసాయి

**ఉప్పల్,మార్చి 21 (సూర్యరేఖ)** బిజెపి చిల్కానగర్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా డప్పు దత్తసాయిని అధిష్టానం నియమించింది. డప్పు దత్తసాయి గత పది సంవత్సరాలుగా క్రమశిక్షణతో పనిచేస్తున్నారు గత ఐదు సంవత్సరాలుగా చిల్కానగర్ డివిజన్ యువమోర్చ అధ్యక్షుడిగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ ఇచ్చిన అనేక పోరాటాలు చేసి విషయం తెలిసిందే,పార్టీ కోసం కష్టపడి పని చేసినవారిని గుర్తుంచి ఒక సామాన్య ఎస్సి సామాజిక వర్గానికి చెందిన యువకుడికి డివిజన్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించడం పట్ల చిల్కానగర్ డివిజన్ బిజెపి నాయకులు,కార్యకర్తలు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డప్పు దత్తసాయి మాట్లాడుతూ...నేను పార్టీకి చేసిన సేవలను గుర్తుంచి నాపై నమ్మకంతో పార్టీ అధిష్టానం చిల్కానగర్ డివిజన్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా పార్టీ అగ్రనేతలకు, డివిజన్ సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నాకు ఇచ్చిన భాధ్యతను శ్రద్ధతో నిర్వహిస్తూ పార్టీ పటిష్టతకు నావంతు కృషి చేస్తానని,అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని తెలిపారు.డివిజన్ పరిధిలో పార్టీ కార్యకమాలను చేస్తూ ప్రజాసమస్యలపై పోరాటం చేస్తామని,వాటి పరిష్కారానికి పోరాడాతమని డప్పు దత్తసాయి పేర్కొన్నారు.



## తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు..

**టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి.మనీరామ్ సింగ్**



**బెల్లంపల్లి,మార్చి 21 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు.నాయకుడు మనీరామ్ సింగ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు.పేద ప్రజల అభ్యున్నతి కొరకు ఏర్పాటు చేసిన తెలుగుదేశం రానున్న రోజుల్లో తెలంగాణలోనూ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఎన్టీ రామారావు అలాగే చంద్రబాబు హయాంలో తెలంగాణలో యువతకు ఏ ప్రభుత్వం చేయలేని గొప్ప పని సింగరేణిలో యువతకు ఉచితంగా ఎంప్లాయిమెంట్ తీసుకోవడం చాలా గొప్ప విషయమని,అలాంటి తెలుగుదేశం పార్టీకి ప్రజలు మరువలేరని అందుకే తెలంగాణలో పూర్వ వైభవం టిడిపికి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎండి అజ్గర్ పాషా,బొల్లు మల్లయ్య,పట్టణ అధ్యక్షులు చింతల రమేష్,కొత్తూరి నారాయణ మాదసీ గోపాల్, సత్యనారాయణ,ఎండి హసన్,సయ్యద్,అన్వర్, సుభాన్,ఎస్.పాండే,పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవులకు దాహార్తిని తీర్చేందుకు తొట్ల ఏర్పాటు..

**కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,మార్చి 21 (సూర్యరేఖ)** వేసవిలో మూగ జీవులకు దాహార్తిని తీర్చేందుకు తొట్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మూగ జీవుల కోసం తొట్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. మనుషులతో సమానంగా మూగ జీవులను ప్రేమించాలన్నారు.శుక్రవారం ఉప్పల్ డివిజన్ లోని కూరగాయల మార్కెట్,తదితర ప్రాంతాల్లో మూగ జీవులకు దాహార్తిని తీర్చేందుకు తొట్లను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రజితాపర మేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ వెటరినరీ డాక్టర్ రంజిత్, డాక్టర్ శ్రీనివాస్ రావు,వెటరినరీ ఆఫీసర్,డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవిరెడ్డి, అలుగుల అనిల్ కుమార్,తుమ్మల రాజేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి వారి పంచలోహా విగ్రహ "ఆగమనం" రథోత్సవం



**రామంతపూర్,మార్చి 21 (సూర్యరేఖ)** పంచలోహ విగ్రహ ఆగమనం రామంతపూర్ పోచమ్మ దేవాలయం నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు పంచ వాద్యంతో భజన సంకీర్తనలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిగింది.భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,ఉప్పల్ మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాసచారి,రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,రేవు నరసింహ,సంకూరి కురుమర స్వామి,ఊరే నాగేష్ గుప్తా,ఉలుగొండ నారాయణదాసు, మాస్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి,పడిగం నాగేష్,జ్ఞానేశ్వర్,కల్మకల్ల లింగం,తమ్మలి రవి,పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## 14 భూసమస్యలు పరిష్కారం..

**ఆర్డీవో హరికృష్ణ**



**బెల్లంపల్లి,మార్చి 21(సూర్యరేఖ)** గత రెండు వారాల్లో తహశీల్దార్ కార్యాలయాలలో నిర్వహించిన భూ సమస్యల పరిష్కార వేదికలో బెల్లంపల్లి డివిజన్ పరిధిలో మొత్తం 14 దరఖాస్తులు పరిష్కరించినట్లు ఆర్డీవో హరికృష్ణ తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయిలో నిర్వహించిన సమీక్షలో ఏసీపీ రవికుమార్ తో కలిసి మాట్లాడారు.డివిజన్ పరిధిలో మొత్తం 34 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు.అతి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలాధికారులు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులుగా బండారి శంకర్





**రాజేంద్రనగర్,మార్చి 21** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల రాజేంద్రనగర్ సర్కిల్ నూతన కమిటీ అధ్యక్షులుగా శివరాంపల్లికి చెందిన బండారి శంకర్ ఎన్నికయ్యారు. రాజేంద్రనగర్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు కే. కృష్ణమాచారి,అధ్యక్షులు డి.సత్యనారాయణ ముదిరాజ్,ఎస్ యాదయ్య,మల్లికార్జున్ గౌడ్,ఆడికె అర్జున్,బంగి శ్రీనివాస్,కే.రఘుగౌడ్ సమక్షంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా రాజేంద్రనగర్ కు చెందిన ముదుమాల శ్రీకాంత్ ముదిరాజ్,కోశాధికారులుగా పుంజాల శ్రీనివాస్ గౌడ్, వి.చందు,మీడియా సెల్ కన్వీనర్ గా బుడిగెల బాబురావు, లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన బండారి శంకర్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,గుడిమల్కాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్,లను కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ బండారి శంకర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూరగాయలు,పండ్ల నిల్వ కాలం పెంచే బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ పై పరిశోధనలు అవసరం

**గ్రీన్ హౌస్ లను తక్కువ ఖర్చుతో నిర్మించేందుకు తగిన పరిశోధనలు చేపట్టాలి..**

**శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి**

**రాజేంద్రనగర్,మార్చి 21** కూరగాయలు,పండ్లు ఎక్కువ కాలం తాజాగా నిల్వ ఉండేందుకు అవసరమైన బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ పై పరిశోధనలు అవసరం ఉన్నాయని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో శ్రీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ తో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి మాట్లాడుతూ . మామిడి, జామ,పప్పడి, బత్తాయి, దానిమ్మ పంటల్లో చీడపీడలను నిరోధించేందుకు పండ్ల కవర్లు వాడుతున్నారని, అయితే ఎక్కువ మొత్తంలో కాగితపు కవర్లను వాడడం వల్ల నష్టాలు కూడా ఎదురవుతున్న నేపథ్యంలో బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వాడకంతో లాభాలు ఇంకా ఉంటాయని ఆయన అన్నారు.ప్రతి పంటకు ప్రత్యేకంగా అవసరమైన రంగులతో కూడిన ప్లాస్టిక్ మల్చు కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సంవత్సరమంతా కూరగాయలు సాగు చేసేందుకు అవసరమైన గ్రీన్ హౌస్ లను తక్కువ ఖర్చుతో నిర్మించేందుకు తగిన పరిశోధనలు కూడా చేపట్టాలని శాస్త్రవేత్తలను కోరారు.పిజి,పిహెచ్ డి విద్యార్థులు సైతం యాంత్రికరణలో పరిశోధన చేస్తే మేలైన ఫలితాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్,డీన్ డాక్టర్ రాజశేఖర్,పరిశోధనా సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, రాజేంద్రనగర్,మోజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్,లు డాక్టర్ పోతరాజు ప్రశాంత్,డాక్టర్ పిడిగం సైదయ్య, ప్రొఫెసర్లు,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహానికి ఆర్థిక సహాయం..



**శివంపేట్,మార్చి 21 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని చిన్న గొట్టుముక్కుల గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివాజీ మహారాజ్ విగ్రహానికి అక్షరాల తన సొంత నిధులతో రూ.20 వేలు శివాజీ యూత్ కి శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, శివాజీ యూత్ సభ్యులు,అందజేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు,సివిఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడమే రోటరీ క్లబ్ లక్ష్యం..


**క్లబ్ సేవా ప్రాజెక్ట్స్ అధ్యక్షులు బాలకోటి రెడ్డి**




**రాజేంద్రనగర్,మార్చి21** పేదలకు రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఎప్పటికీ సేవలు అందిస్తూ ఉంటుందని క్లబ్ సేవా ప్రాజెక్ట్స్ అధ్యక్షులు బాలకోటి రెడ్డి అన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీ విద్యానికేతన్ హైస్కూల్, రాంబాగ్, అత్తాపూర్,రాజేంద్రనగర్ లో నిరుపేద విద్యార్థికి వీల్ చైర్ను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ...మహిళా సాధికారత,సమాజ ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని రోటరీ ప్రతినెల వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని అన్నారు.నిరుపేద మహిళలు బాలికలకు కుట్టు మిషన్లు బై సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి,వీసిరెడ్డి,రాజ కృష్ణ, పాఠశాల నిర్వాహకులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్ చెరువులో కాలుష్య జలాల నివారణ చర్యలు ఏవి.!

**బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇన్చార్జ్ పి.కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్,మార్చి 21** జంట నగరాలకు తాగునీరు అందించే హిమాయత్ సాగర్ చెరువులో కాలుష్య నివారణ చర్యలు తీసుకోవడం లేదని భారత్ రాష్ట్ర సమితి రాజేంద్రనగర్ ఇన్చార్జ్ పట్లోల కార్తీక్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.శుక్రవారం హిమాయత్ సాగర్ చెరువులో కాలుష్య జలాలు కలుస్తున్న ప్రాంతాన్ని సందర్శించి ఆయన పరిశీలించారు అనంతరం పట్లోల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. హైడ్రా పేరుతో సామాన్యుల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా కమిషనర్ జంట నగరాలకు మంచినీరు అందించే జంట జలాశయాల కబ్జాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చారిత్రాత్మక హిమాయత్ సాగర్,గండిపేట జలాశయాల పరివాహక ప్రాంతాలలో ప్రాంతాలలో విచ్చలవిడిగా కాలుష్య జలాలు కలుస్తున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.ప్రధానంగా శంషాబాద్ ప్రాంతం నుండి హిమాయత్ సాగర్ చెరువులో కాలుష్య జలాలు పెద్ద మొత్తంలో వరద వచ్చి చేరుతున్నాయని వాటిని నగర ప్రజలకు తాగునీరు అందించి అనారోగ్యాల పాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం సిద్ది నీటిని అందిస్తామని చెప్తున్నా క్షేత్ర స్థాయిలో జలమండలి అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు.కాలుష్య జలాలు జంట జలాశయాలలో కలవకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమం



**రాజేంద్రనగర్,మార్చి 21** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ సభ్యులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. రాజేంద్రనగర్లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మార్చి 20 వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది.ఫ్యాకల్టీ సభ్యుల్లో సామర్థ్యాల పెంపునకుద్దేశించిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.సమయపాలన, నిజాయితీలే వృత్తిపరంగా విజయాలకు దోహదం చేస్తాయని ఆయనన్నారు. అదేవిధంగా ఆర్థిక వనరుల యాజమాన్యం చాలా ముఖ్యమైందని రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్ వివరించారు.40 మంది ఫ్యాకల్టీ సభ్యులకి అధునాతన బోధనా పద్ధతులు, నాయకత్వ లక్షణాలు తదితర అంశాలపై 12 సెషన్స్ లో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. విశ్వవిద్యాలయం పరిధిలో తెలంగాణలో ఉన్న కళాశాలల నుంచి ఫ్యాకల్టీ సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ కె.ఝాన్సీరాణి,డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కె.బి.ఈశ్వరి,లు గెస్ట్ ఆఫ్ హానర్ గా పాల్గొన్నారు.సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సురేష్ స్వాగతోపన్యాసం ఇచ్చారు.ఈ సందర్భంగా ట్రైనింగ్ బ్రోచర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ భక్త మార్కండేయ 11వ వార్షికోత్సవం వేడుకలు .




**బెల్లంపల్లి,మార్చి 21 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయంలో శుక్రవారం ఆలయం 11వ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో 108 కళాశాలతో అష్టోత్తర, శతఘటభిషేకం,వెండి నాగభరణ అలంకరణ,స్వామీ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పట్టణంలోని పద్మశాలీలు పెద్ద ఎత్తున స్వామివారి దర్శనం చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్,మందమర్రి సింగరేణి జనరల్ మేనేజర్ జి.దేవేందర్,గోలేటి సింగరేణి జనరల్ మేనేజర్ మహేందర్ రెడ్డి,లు ఆలయని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అద్యక్షుడు గుండేటి సతీష్,ప్రధాన కార్యదర్శి ఉమా ప్రసాద్, కోశాధికారి మంచిక్కట్ల రాజు,ప్రచార కార్యదర్శి లక్ష్మీనారాయణ,ఆలయ మహిళా కమిటి అధ్యక్షురాలు శోభ రాణి,పద్మశాలి సేవా సమాజం ట్రస్ట్ అద్యక్షులు గడ్డం జగన్నాథం,సిలివేరి నరసింగం, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటస్వామి,కోశాధికారి చిదురాల భావన ఋషి,పద్మశాలి సేవా సమితి అధ్యక్షుడు డికొండ రాజలింగం,ఎస్సై ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..



**నిజాంపేట,మార్చి21(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి,గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో అంతర్గత రోడ్లు బాగోలేనందున మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామన్నారు.సీసీ రోడ్డు కృషి చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,ఉప సర్పంచ్ తుమ్మల రమేష్,ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి,డైరెక్టర్ బాజా రమేష్,తుమ్మల రమేష్,బొమ్మన మల్లేశం,బిక్షపతి,కాకి రాజయ్య, సంగెపు నారాయణ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ చెరువు నీటిని తోడేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని..డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించిన గ్రామ రైతులు



**నిజాంపేట,మార్చి21(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో గల హైదర్ చెరువు కాలువల నుండి నీటిని మోటార్ల ద్వారా తోడేస్తున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం నిజాంపేట డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,కి గ్రామ రైతుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో హైదర్ చెరువు కింద సుమారు 400 ఎకరాల వరి పంట సాగు చేస్తున్నామని,చెరువులో నీటి శాతం తక్కువ ఉండడంతో గ్రామానికి చెందిన వేములపెద్ద అంజయ్య,పట్నం శ్రీశైలం,గొల్ల బిక్షపతి,లు జెసిబి ద్వారా కాలువ తీసి అందులో మోటార్లు వేసి నీటిని తోడిస్తున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకొని మోటార్లను సీజ్ చేయాలని గ్రామ రైతులు కోరారు.ఈ కార్యక్రమంలోగ్రామ తాజా మాజీ సర్పంచ్ అమర సేనారెడ్డి, నాగరాజు,రైతులు చంద్రం,సురేష్,నరేష్,పర్శరాములు,భూదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న పది పరీక్షలు




**నిజాంపేట,మార్చి21(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శుక్రవారం మొదటి రోజు 10 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని మండల విద్యాధికారి యాదగిరి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పది పరీక్షలలో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలకు సంబంధించి 144 మందికి 143 హాజరై పది పరీక్షలు రాశారన్నారు.పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంపుకు విద్యార్థుల నుంచి కృతజ్ఞత ర్యాలీ



**రాజేంద్రనగర్,మార్చి21** అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించడం పట్ల రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం,కే.కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చరల్ యూనివర్సిటీలు సంయుక్తంగా హర్షం వ్యక్తం చేశాయి.ఈ సందర్భంగా మూడు విశ్వవిద్యాలయాల విద్యార్థులు విశిష్టమైన బైక్ ర్యాలీ నిర్వహించాయి.బీసీలకు రిజర్వేషన్ పెంపు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు బోధన భోదనేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.విద్యార్థుల ఉత్సాహంతో రిజర్వేషన్ పెంపుకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,బీసీ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ ర్యాలీ బీసీ నినాదాలతో యూనివర్సిటీలలో మారుమోగింది.బీసీల అభివృద్ధికి బాసటగా తెలంగాణ ప్రభుత్వం,రిజర్వేషన్ పెంపుతో బీసీలకు న్యాయం,తెలంగాణ ప్రభుత్వానికి శత శత ధన్యవాదాలు అంటూ నినాదాలు చేశారు.విశ్వవిద్యాలయాల ప్రతినిధులు భిక్షపతి,డాక్టర్ కవిరాజు,డాక్టర్ సతీష్,లోకేష్,రమేష్,దశరథ్, షరీపుద్దీన్, చెంచు రామయ్య,సాయికిరణ్,ఉమేష్, లు మాట్లాడుతూ. బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఈ 42% రిజర్వేషన్ పెంపు ఒక చారిత్రక నిర్ణయమని అన్నారు.ఈ రిజర్వేషన్ పెంపు ద్వారా వెనుకబడిన వర్గాలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.విద్యార్థులు తమ కృతజ్ఞతను వ్యక్తపరుస్తూ,బీసీ వర్గాల అభివృద్ధికి ఈ నిర్ణయం మైలురాయిగా నిలుస్తుందన్నారు.అలాగే భవిష్యత్తులో కూడా బీసీల సాధికారత కోసం మరిన్ని న్యాయమైన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పట్లోల కార్తీక్ రెడ్డి



**మణికొండ,మార్చి21** రంజాన్ మాసం మతసామరస్యానికి ఎంతో దోహదం చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పట్లోల కార్తీక్ రెడ్డి అన్నారు.పవిత్ర ఉమ్రా క్షేత్రంనకు మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ అజీమ్ నాయకత్వంలో వెళ్లి వచ్చిన షేక్ అరిఫ్ మొహమ్మద్, మొహమ్మద్ అస్సీంల ఆధ్వర్యంలో మణికొండ పరిధి నెక్నంపూర్ పాయినేర్ ఎస్టేట్ లోని మస్జీద్ ప్రక్కన ఎంకే టవర్స్ లో గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఇచ్చారు.ఈ కార్యక్రమానికి పట్లోల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటూ పవిత్రంగా అల్లాను వేడుకోవడం,ఇఫ్తార్ విందులు నిర్వహిస్తూ అందరూ కలుసుకోవడంతో అందరిలో ఐకమత్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు కలీం,అరీఫ్ శామొహిద్దిన్,అజిముద్దీన్ బైగ్,ఫారతుల్లా బైగ్,సీతారాం ధూళిపాళ,కుంబగళ్ళ ధనరాజ్,గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్, రామసుబ్బా రెడ్డి,కీర్తి లత గౌడ్,దిలీప్,రాజేంద్రప్రసాద్, విజయ లక్ష్మి,మల్యాద్రి నాయుడు,యాలాల కిరణ్,భాను చందర్,సుమనళిని,సుమన్,బొడ్డు శ్రీధర్,మహేందర్,కృపాకర్,యాలాల బెన్నీ,దీపక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో మంచినీటి సమస్యలను పరిష్కరించాలి..

వినతిపత్రం అందజేసిన స్థానికులు



**మణికొండ,మార్చి21** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మంచినీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు జలమండలి అధికారులను కోరారు.ఈ మేరకు జలమండలి అధికారులను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ. మణికొండ మునిసిపాలిటీ అభివృద్ధి దూసుకుపోతుందని,కానీ నీటి సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు.ప్రధానంగా త్రాగు నీటి సరఫరాకు ఎప్పుడో పాత కాలంలో వేసిన 4 ఇంచిల పైప్ లైన్ ద్వారా వచ్చే నీరు సరిపోవడం లేదని అన్నారు.దీంతో మణికొండ జలమండలి 18 వ డివిజన్ అధికారిని కలసి ప్రజా ప్రయోగార్థం పాత లైన్ స్థానంలో కొత్తగా 6 లేదా 8 ఇంచీల పైప్ లైన్ వేసి నీటి సరఫరా పెంచాలని కోరినట్లు తెలిపారు.ఈ భాను చందర్,హుస్సేన్,దీపక్ సింగ్,భరత్,దిపక్,సంగం శ్రీకాంత్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే హక్కులను సాధిస్తాం

### రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



**రాజేంద్రనగర్,మార్చి21** పోరాటాలతో కార్మికుల హక్కులను సాధిస్తామని రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ చౌరస్తాలో కార్మికులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖను ఆయన ఆధీనంలోనే పెట్టుకున్నారన్నారు.మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ఇప్పుడు జరుగుతున్నా రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో మున్సిపల్ సంస్థ లో పనిచేస్తున అన్ని రంగాల్లో కార్మికులు విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు అమలు జరుగుతాయని,కార్మికులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల సమస్యల మీద కనీస వేతనాల మీద మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్,నరసింహ, రమేష్, ఇందిరమ్మ, శాంతమ్మ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండాపూర్ లో విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం





**రామాయంపేట,మార్చి21(సూర్య రేఖ)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ,విఎస్టీ ఇండస్ట్రీస్ తూప్రాన్ వారి సహకారంతో మల్లారెడ్డి హాస్పిటల్ సూరారం మేడ్చల్ జిల్లా వారి సౌజన్యంతో కొండాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య శిభిరంను మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి ప్రారంభించారు.గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది.రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆరోగ్య శిభిరాలను నిర్వహిస్తూ పేదలకు సేవలు అందించడం పట్ల ఎంపీడీవో హర్షం వ్యక్తం చేశారు.జిల్లా ఉప వైద్యాధికారి జ్ఞానేశ్వర్,మనోహరాబాద్ తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,సిహెచ్ఓ బాల నరసయ్య,విఎస్ టి కంపెనీ అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ గోపికృష్ణ తదితరులు వైద్య శిబిరాన్ని సందర్శించారు.మల్లారెడ్డి హాస్పిటల్ ప్రత్యేక వైద్య బృందం గ్రామానికి చేరుకొని ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించింది.అంతేకాకుండా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ వైద్య పరీక్షల్లో సుమారు 170 మంది వరకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు నిర్వహించిన వారిలో డాక్టర్లు మణికంఠ,ఖ్యాతి,సంజన,రాకేష్ దంత పరీక్షలు నిర్వహించారు.సాయికిరణ్,యశస్వినిలు నరాలకు సంబంధించిన కీళ్ల నొప్పులు,దగ్గు,దమ్ము రోగులను పరీక్షించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు,కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డిజి.శ్రీనివాస శర్మ,మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పి.దామోదర్ రావు, దేమేయాదగిరి, మద్దెల సత్యనారాయణ,సభ్యులు తోట శ్రీనివాస్ గుప్తా,వి.సతీష్ రావుతో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం..



**నిజాంపేట,మార్చి21(సూర్యరేఖ)** ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంకు కృతజ్ఞతలు తెలుపుతూ నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలుపుతూ మాదిగల కొరకు అనునిత్యం పోరాడుతున్న మందకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర నాయకులు పాతూరి రాజు,జిల్లా నాయకులు కొమ్మట సుధాకర్,మండల అధ్యక్షుడు కొమ్మాట అమర్, ఉపాధ్యక్షుడు కొమ్మాట రాజు,లద్ద స్వామి,లద్ద ప్రభాకర్, కొమ్మటస్వామి,కొమ్మట ఎల్లం,మేకల శీను, కొమ్మాట దాసు,దొమ్మాట రాజు,కొమ్మాట రవి, స్వామి,గరుగుల వినోద్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణీ..



**నిజాంపేట,మార్చి 21(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట జిల్లా పరిషత్ హైస్కూల్ లో శుక్రవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు గ్రామస్తులు ప్రశాంత్ యాదవ్, ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్,కంబాక్స్ లను అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...పదవ తరగతి విద్యార్థులంతా ఒత్తిడికి గురికాకుండా పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి,ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,గ్రామస్తులు మహేందర్ యాదవ్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం..



**నిజాంపేట,మార్చి21(సూర్యరేఖ)** మండలం చౌకత్ పల్లి గ్రామంలో శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రావిపల్లి అమరసేనా రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో రోడ్లు బాగోలేనందున మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,సహకారంతో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామన్నారు.సీసీ రోడ్లకు సహకరించిన ఎమ్మెల్యే,కు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లాల్య నాయక్,సుర రాములు,సూర్య నాయక్,రాజు నాయక్,వార్డ్ మెంబెర్ మంజుల,బోయిని నాగరాజు, బాలయ్య,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్,మార్చి 21( సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విద్యా, ఉద్యోగ,స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించి శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు అసెంబ్లీ చాంబర్ లో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోరంపేట కృష్ణ ముదిరాజ్,విశ్వకర్మ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లాల్కోట వెంకటాచారి, విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి,లు తదితరులు ఘనంగా సీఎంను సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్,ఆన్‌లైన్ గేమింగ్లకు యువత అలవాటు పడొద్దు..

**డబ్బులు పెట్టుబడి పెట్టి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు..**

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డ**



**మెదక్,మార్చి 21(సూర్యరేఖ)** యువత,విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్‌లకు అలవాటు పడి,సైబర్ మోసగాళ్ళు పన్నిన ఉచ్చులో పడి డబ్బులు కోల్పోయి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని,అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్లకు పాల్పడిన,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన,ప్రోత్సాహించిన అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత,విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువత దీనిపై ఆసక్తి చూపుతున్నారు.ఆన్లైన్ బెట్టింగ్,గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని,అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్లకు పాల్పడినా,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా,ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఇన్ఫ్లుఎన్సర్లు పై,కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఆన్‌లైన్ బెట్టింగ్,గేమింగ్ యాప్ లు నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడతాయని,బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు.ఆన్‌లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని,ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం,అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని,గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ఎవరిపైనా ప్రచారం చేస్తే ఉపేక్షించేది లేదని,జిల్లా ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి,మీ చుట్టూ ప్రక్కల ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 100 డైల్ లేదా మీ సమీప పోలీసు స్టేషన్ నందు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది తెలిపారు.

# మణికొండలో సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ తరపున కృషి





**మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు**

**సీతారాం ధూళిపాళ**

**మణికొండ,మార్చి 21** మణికొండ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ తరపున నిరంతరం పోరు చేస్తూనే ఉంటామని మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.గుడ్ మార్నింగ్ మణికొండ బీఆర్ఎస్ పార్టీ మార్నింగ్ వాక్ శుక్రవారం పుప్పాలగూడ శ్రీ లక్ష్మినరసింహ స్వామినగర్ వీధులలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్నారు. జనావాసాల మధ్యలో ఈఐపీఎల్ రెడిమిక్స్ ప్లాంట్ నడుపుతున్న కారణంగా దుమ్ము,ధూళి,శబ్ద,వాయు కాలుశ్యాలతో చిన్న,పెద్దలు అనారోగ్య పాలవడం,నిద్ర లేమితో బాధపడుతూ ఈ సమస్యల గురించి పలుమార్లు స్థానిక నాయకులకు,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ స్పందన లేదని వాపోయారు.రెడిమిక్స్ ప్లాంట్ లేబర్ క్యాంప్ గుడిసెలు వేసిన కారణంగా పుప్పాలగూడ గ్రామ స్మశాన వాటికకు పాతకాలం నుంచి ఉన్న బండ్ల బాట కబ్జాకు గురి కావడం,స్వచ్ఛత పాటించకపోవడం,రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని,షేక్పేట్ నుంచి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వరకు చేపట్టవలసిన రేడియేల్ రోడ్(నెంబర్ 5) అసంపూర్తిగా ఉన్న కారణంగా మణికొండ ప్రజానీకం తీవ్ర ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్నారని,కావున హెచ్ఎండిఏ అధికారులు ఈ రోడ్డు పనిని త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.కాలనీకి మంచినీరు నిర్ణీత సమయంలో రాకుండా,వచ్చినా అరగంట నుంచి 45 నిమిషాలు రావడం వలన సరిపోవడం లేదని తెలియజేశారు.ఇక్కడ దాదాపు 70 నుంచి 80 వీధి కుక్కల కారణంగా పిల్లలు పెద్దళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి మున్సిపాలిటీ వారు సత్వరమే స్పందించి వీధి శునకాలకు షెల్టర్ హొమ్స్ ఏర్పాటు చేయాలని, రహదారులకు మున్సిపాలిటీ ప్యాచ్ వర్క్ చేయించని కారణంగా స్థానికులే ప్యాచ్ వర్కు చేసినట్టు తెలిపారు.ఇక రోడ్డు లెవెల్ పాటించని కారణంగా వర్షాకాలంలో కొన్ని చోట్ల మోకాళ్ళ లోతు నీళ్లు నిలుస్తున్నవని, మున్సిపాలిటీ వారు రోడ్లు శుభ్రం చేసే కార్యక్రమం నెలకి మూడు లేక నాలుగు సార్లు మాత్రమే చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,హైదరాబాద్ వాటర్ వర్క్స్,హెచ్ఎండిఏ, మణికొండ మున్సిపాలిటీ అధికారులందరిపై సమస్యలకు పరిష్కార దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్,ఉపేందర్నాథ్ రెడ్డి,సంగం శ్రీకాంత్, దిలీప్,కిరణ్ యాలాల,భాను చందర్, సుమనళిని, సుమన్, బొడ్డు శ్రీధర్,మహేందర్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి రూరల్ జిల్లాలో బీజేపీ మరింత బలోపేతం

**బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను సన్మానించిన**


**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్**





**శంషాబాద్,మార్చి 21**భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ సారధ్యంలో బీజేపీ మరింత బలోపేతం కావడం ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్ మాట్లాడుతూ. రాష్ట్రంలో బీజేపీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మరింత చొరవతో బీజేపీని బలోపేతానికి శ్రమించాల ని పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేసేందుకు నాయకులు,కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాల ని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి చేరేలా నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో నర్కుడ మాజీ సర్పంచ్ సిద్దులు,బిజెపి మండల ఉపాధ్యక్షులు బూరుకుంటా సంజీవ,బిజెపి నాయకులు బూరుకుంటా గోపాల్,ఎలాగని నగేష్ గౌడ్, సంతోష్ గౌడ్, బొమ్మ నర్సింహా,మెండే కుమార్ యాదవ్, కనకమామిడి కిట్టు,పర్వతం వినోద్,దిరిశల నాగేశ్వర్ రావు,పొగాకు రామ కృష్ణ,బూరుకుంటా భాస్కర్, నాగమల్లి శేఖర్,మెడి బాయ్ శ్రీనివాస్,కుమ్మరి భాస్కర్,నీరటి కుమార్, మంచే శ్రీను,కర్రే నర్సింహా,తెలుగు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కెంచె లలిత దశ దిన కర్మకు హాజరైన పట్లోల కార్తీక్ రెడ్డి..



**రాజేంద్రనగర్,మార్చి 21** మైలార్ దేవ్ పల్లి డివిజన్ భారత రాష్ట్ర సమితి పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు యాదగిరి భాస్కర్ అమ్మమ్మ కెంచె లలిత ఇటీవల పరమపదించారు.శుక్రవారం ద్వాదశ దిన కర్మ మార్కండేయనగర్ లోని స్వగృహం లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి హాజరై కీర్తిశేషులు కెంచె లలిత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించార.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,సీనియర్ బీఆర్ఎస్ ఎస్.వెంకటేష్ కురుమ,బీఆర్ఎస్ నాయకులు డి.రమేష్ ముదిరాజ్,నోముల రాము యాదవ్,రాఘవేందర్ యాదవ్,రాజేష్ యాదవ్, మైసిరెడ్డి,అరుణ్ ముదిరాజ్,అశోక్,కార్యకర్తలు,కెంచె నర్సింహా, బాలమణి, లావణ్య,అరుణ,సరిత, కవిత,రామ స్వామి నర్సింగ్ రావు,నాగేందర్,శ్రీను, మల్లేష్, నవీన్, శశిరాజ్,విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో రోడ్డు సమస్యను పరిష్కరించాలి..

**సీపీఎం నాయకుల డిమాండ్**



**రాజేంద్రనగర్,మార్చి21** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీ సిహెచ్ ఎఫ్ ఎన్ చర్చ్ సమీపంలో రోడ్డును తవ్వి వదిలేశారని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ అన్నారు.సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు ఎస్ మోహన్ అధ్యక్షతన రాజేంద్రనగర్ డివిజన్ వీకర్ సెక్షన్ కాలనీలో పర్యటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...రాజేంద్రనగర్ డివిజన్ శివరాంపల్లి ఏరియా వీకర్ సెక్షన్ కాలనీ సిహెచ్ ఎఫ్ఎన్ చర్చ్ రోడ్డు ప్రధానంగా ఈ మధ్య ఆరు నెలల కాలం నుండి 6-11-35 డోర్ నెంబర్ నుండి 50 డోర్ నెంబర్ వరకు ఉన్న రోడ్లు తవ్వి రోజుల తరబడి వదిలేశారన్నారు.కానీ మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని,దీంతో సిపిఎం పార్టీ నాయకులు అనేక నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ఇటివల పది రోజుల కింద అర్ధరాత్రి 3 గంటలకు వచ్చి ఉన్న రోడ్డును సగం మాత్రమే పూర్తి చేయడం జరిగిందన్నారు.ఆ రోడ్డుకు ఎలాంటి క్యూరింగ్ చేయట్లేదని,వేసిన రోడ్డు అడ్డదిడ్డంగా వేశారన్నారు.సగభాగమైన రోడ్డును వదిలిపెట్టారని,కాంట్రాక్టర్ లాభాల కోసం కొంతమంది ప్రభుత్వ అధికారుల లాభాల కోసమే ఈ రోడ్డు వేసినట్టుగా అనిపిస్తుందని,పూర్తి చేయాలని అధికారులను ఫోన్ ద్వారా ప్రయత్నించిన ఎవరు స్పందించడం లేదన్నారు.కావున సిపిఎం పార్టీ ఈ బస్తీని పర్యటించి ఈ సమస్యను పరిష్కారించాలన్నారు.లేని యెడల ఈ కాలనీకి సంబంధించి ప్రజలందరిని తీసుకొని కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు కాలే రాజు, మండల నాయకులు కార్యకర్తలు వెంకటయ్య, అమరావతి, మైసమ్మ,బాబయ్య, కిషోర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి బురదమయంగా మారిన ఎన్జీవోస్ కాలనీ..

**రోడ్డుపై పారుతున్న వర్షపు నీరు భయాందోళనలో కాలనీవాసులు..**



**చేగుంట,మార్చి 21(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీలోని శుక్రవారం భారీ వర్షం కారణంగా రోడ్లన్నీ బురదతో జలమయమయ్యాయి.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ...వర్షాలు అధికంగా కురవడంతో కాలనీలో రోడ్డుపైకి మోరిలోని బురద వాకిట్లోకి వస్తుందన్నారు.ఈ బురదతో కాలనీలో దుర్వాసన, అంటువ్యాధులు ప్రభులే అవకాశం ఉందని,దీనివలన కాలనీలో క్రిములు,కీటకాలు, దోమలు,ఎక్కువగా వస్తున్నాయన్నాయి..ఇకనైనా సంబంధిత అధికారులు చొరవచూపి కాలనీకి సిసి రోడ్లు,డ్రైనేజీలు కట్టించేలా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

# 24న జిల్లా కాంగ్రెస్ పార్టీ సన్నాక సమావేశం

కైలాస్ శ్రీనివాసరావు

**కామారెడ్డి,మార్చి 21(సూర్యరేఖ)** ఈనెల 24న మధ్యాహ్నం 3 గంటలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్ లో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సన్నాక సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్, షట్కన్ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు,జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు,తెలంగాణ ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు హాజరవుతున్నారని కైలా శ్రీనివాసరావు, కు తెలిపారు. కామారెడ్డి మాజీ శాసనసభ్యులు పిసిసి అబ్జర్వర్ కత్తి వెంకటస్వామి,నరేష్ జాదవ్ తిరుపతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యుఐ,బీసీ సెల్ మైనార్టీ సెల్ ఎస్టీ సెల్ సేవాదళ్ అనుబంధ సంస్థలు,మండల కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు,నాయకులు,జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కైలా శ్రీనివాసరావు తెలిపారు.మాజీ ఎంపీపీలు మాజీ జడ్పిటిసిలు సింగల్ విండో చైర్మన్లు, మాజీ సర్పంచులు,మాజీ మున్సిపల్ చైర్మన్లు,వైస్ చైర్మన్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండరాజు,



జిల్లా గ్రంథాల సమస్యలు చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోని శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజాగౌడ్,ఓబీసీ సెల్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్,కారంగుల అశోక్ రెడ్డి,ఎక్స్ జెడ్పిటిసి నిమ్మ మోహన్ రెడ్డి పంపరి లక్ష్మణ్,వైద్య కిషన్రావు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కన్నయ్య, కాళ్ళ గణేష్,తేజపు ప్రసాద్,సలీం,పోదల రాజు, దోమకొండ శ్రీనివాస్,సబ్బని శంకర్,కిరణ్,నర్సాగౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకులు సుమ,నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు....

**గూడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉషగొని శంకర్ గౌడ్**



**శివంపేట,మార్చి21(సూర్య రేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో ముస్లిం సోదరులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉషగోని శంకర్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామంలోని ముస్లిం సోదరులు పార్టీలకతీతంగా విచ్చేసి ఇఫ్తార్ విందు స్వీకరించారు.ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మత్స్యసంఘం నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు



**రామయంపేట,మార్చి21(సూర్య రేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మత్స్య సహకార సంఘం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం చైర్మెన్ తొంటవాలి యాదగిరి మాట్లాడుతూ..మత్స్యకారుల సమస్య లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరి వెళ్తున్న తమను తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేయడం సమంజసం కాదని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో ఉదయం పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారని ఆయన పేర్కొన్నారు.ఈ విషయం లో తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలి.. షబ్బీర్ అలీ



**కామారెడ్డి, మార్చి 21 (సూర్యరేఖ)** ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశా మందిర్లో జిల్లా కలెక్టర్ తో కలిసి కామారెడ్డి పట్టణం, నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యపై అధికారులతో సంరక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని తెలిపారు. త్రాగునీటి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమస్యలు ఉత్పన్నం కాకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్రెడ్డి,మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**రామయంపేట,మార్చి21(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అధ్యక్షులుగా చింతకింది బసవయ్య, ఉపాధ్యక్షులుగా ఎర్రం సత్యం,ప్రధాన కార్యదర్శిగా పచ్చంటి రాము,కోశాధికారిగా ఎర్రం శ్రీకాంత్,కమిటీ సలహాదారులుగా సాదుల పరుశురాములు,ఎర్రం శ్రీనివాస్, చింతకింది నర్సింలు,బేస్త హనుమంతు,చిన్నవాలి స్వామిలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పుట్టి రాజు మాట్లాడుతూ.. గోల్పర్తి గ్రామంలో వచ్చే మే నెలలో పెద్దమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.మెదక్ నియోజకవర్గంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావులు ఆలయాల అభివృద్ధికి చాలా కృషి చేస్తున్నారని,అది మాకు చాలా సంతోషంగా ఉందని అయన తెలిపారు.అదేవిదంగా గోల్పర్తి గ్రామ శివారులో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ లేక దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా ముదిరాజులు చాలా ఇబ్బంది పడుతున్నారని,ప్రహరీగోడ నిర్మాణానికి ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేయాలని అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## చెరువులో స్నానానికి వెళ్లి నీట మునిగి బాలుడు మృతి



**రామాయంపేట,మార్చి21(సూర్య రేఖ)** చెరువులో స్నానానికి వెళ్లి నీట మునిగి బాలుడు మృతి చెందాడు.వివరాల ప్రకారం. రామాయం పేట మండలం కాట్రియాల గ్రామంలో శు క్రవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో కాసు రిక్విత్(12) ఏడవ తరగతి చదువుతున్నాడు.మరో ఇద్దరు పిల్లలు మధ్యా హ్నం ఒంటిపూట బడులు కాగానే అందరు కలిసి ఎవరికి చెప్పకుండా స్నానం చేయడానికి కాట్రియాల గ్రామ శివారులోని పెద్దచెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి చనిపోయాడు.మృతుని శవాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ తరలించినట్లు తెలిపారు.మృతుని తండ్రి కాసు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.

# పాత సీసీ రోడ్డు శిథిలానికి చేరింది







**కొత్తదైన నాణ్యతతో చేపట్టాలి**
**పాత కాంట్రాక్టర్కు కాకుండా, నాణ్యతతో నిర్మించే కాంట్రాక్టర్కు ఇవ్వాలి..**
**పాత సీసీల పక్కన కట్టెలు మట్టి పోయని దుస్థితి..**
**ఇటీవల గ్రామంలో వేసిన సీసీ రోడ్ల దుస్థితి..**
**దామరచెరువు గ్రామ ప్రజల ఆవేదన..**

**రామయంపేట,మార్చి21(సూర్య రేఖ)** దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించని విధంగా రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో సీసీ రోడ్ల పరిస్థితి దాపురించింది.ప్రభుత్వం నాణ్యతతో సీసీ రోడ్లు నిర్మించాలని నిధులు మంజూరు చేస్తే సదరు కాంట్రాక్టర్ నాసిరకంగా రోడ్లు నిర్మించడంతోపాటు సీసీ రోడ్ల పక్కన కనీసం తట్టెడు మట్టి కూడా పోయలేదంటున్నారు.వేసిన కొద్ది నెలలకి సీసీ రోడ్డుపై కంకర తేలింది.అంతేకాకుండా సాగర్ కాంట్రాక్టర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించి అక్కడక్కడ ఏర్పాటు చేసిన బిల్లులపై కనీసం మట్టి కోసం దాఖలాలు లేవు.అంతేకాకుండా గతంలో గ్రామంలో పనిచేసిన ఎక్కడ కూడా తూ..తూ.. మంత్రంగా పనిచేశాడు తప్ప ఇక్కడ కూడా సక్రమంగా పనిచేయలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంలో ప్రశ్నిస్తే తమపై దాడులు చేయడానికి కూడా వినకాడని పరిస్థితి నెలకొందని భయాందోళనలో ఉన్నారు.అలాగే తాను ఎమ్మెల్యే మనిషి అని చెప్పుకుంటూ గ్రామంలో ఆయనే పేరును సైతం దెబ్బతీస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు ఏదైనా ఇబ్బంది కలిగితే ఆ పూర్తి బాధ్యత సదర్ కాంట్రాక్ట్ ది అని ప్రజలు అంటున్నారు.

## ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**



**కామారెడ్డి,మార్చి21(సూర్యరేఖ)** ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తో కలిసి కామారెడ్డి పట్టణం,నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యపై అధికారులతో సంరక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని తెలిపారు.త్రాగునీటి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.సమస్యలు ఉత్పన్నం కాకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రాజేందర్రెడ్డి,మిషన్ భగీరథ పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు సర్కార్ అండ

**పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్**



**కామారెడ్డి,మార్చి21(సూర్య రేఖ)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి తెలిపారు.గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటు చేసిందని గల్ఫ్ లో కార్మికులు చనిపోతే వారి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించిందని ఆమె తెలిపారు. ఇందులో కామారెడ్డి జిల్లాలో సంగుజి మార్కుమాచారెడ్డి,గార్లే ప్రభాకర్,బోనాలు లింగంపేట చాకలి పోచయ్య,గాంధారిలను ప్రభుత్వం గుర్తించిందని ఆమె తెలిపారు.ఒక్కో లబ్ధిదారునికి రూ.ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ఆమె తెలిపారు.గల్ఫ్ కార్మికుల మృతులకు ఐదు లక్షల ప్రకటించడం ఆశనీయమని ఆమె అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి అకాల మరణాన్ని పొందిన కార్మికుల మృతులకు రూ.ఐదులక్షల ఎక్స్గ్రేషియా మొదలుపెట్టిందని,ఈ పథకం ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు తోడ్పడుతుందని ఆమె అన్నారు.గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని ఆమె అన్నారు.

## మెగాస్టార్ చిరంజీవికి శుభాకాంక్షలు

**నక్క మల్లేశం**



**కామారెడ్డి,మార్చి21(సూర్య రేఖ)** జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న అన్నయ్య మెగాస్టార్ చిరంజీవికి అభినందనలు ఈ అవార్డుతో అన్నయ్య చిరంజీవి కీర్తిని మరింత పెంచనుందని మల్లేశం తెలిపారు.సాధారణ మధ్య తరగతి ఎక్సైజ్ కానిస్టేబుల్ కొడుకుగా జీవితం మొదలుపెట్టి స్వశక్తితో కళామతల్లి దీవెనలతో చిత్ర రంగంలో మెగాస్టార్ గా ఎదిగి నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా అభిమాన అభిమానులను అలరిస్తూ తన నటనతో ఉత్తమ నటుడిగా 9 ఫిలింఫేర్ అవార్డులు,మూడు నంది అవార్డులు అందుకున్న నటనకు పర్యాయపదంగా నిలిచిన వ్యక్తి మెగాస్టార్ తన సేవాభావంతో చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి ఆపదలో ఉన్నవారికి రక్తదానం నేత్రదానం అందిస్తున్నట్లు తెలిపారు.కోట్లాది మంది అభిమానులను సమాజ సేవకులుగా మార్చిన వ్యక్తి కొణిదల చిరంజీవి తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు ఎంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా గాను పరోక్షంగా గాను,సహాయ సహకారాలు అందిస్తున్న మెగాస్టార్ చిరంజీవికి అభినందనలు తెలిపారు.



## ‘శారీ’ చూశాక అమ్మాయిలు జాగ్రత్త పడతారు

ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కొత్త సినిమా ’శారీ’. ఈ చిత్రంలో సత్య యాదు, ఆరాధ్య దేవి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని సైకలాజికల్ థ్రిల్లర్ కథతో దర్శకుడు గిరి కృష్ణ కమల్ రూపొందించారు. ఆర్జీవీ, ఆర్వీ ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్ పీ బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవిశంకర్ వర్మ నిర్మించారు. శారీ సినిమా ఏప్రిల్ 4న తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషలలో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుంది. హైదరాబాద్‌లో శారీ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ “-మనం ఎవరితోనైనా డైరెక్ట్ గా మాట్లాడినప్పుడు పెద్దగా వారితో కనెక్ట్ కాము. కానీ వాట్సాప్ లాంటి సోషల్ మీడియా యాప్స్ ద్వారా మాట్లాడుకున్నప్పుడు మనం వారిని నేరుగా చూడటం లేదు గనుక త్వరగా వారితో కలిసిపోతాం. మన వ్యక్తిగతమైన విషయాలు కూడా చెప్పేస్తుంటాం. శారీ సినిమా నేపథ్యమిదే. ప్రాథమికంగా చూస్తే ఇది చాలా సీరియస్ సబ్జెక్ట్. నేను ఈ చిత్రానికి మూల కథ రాశాను. గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహించాడు. ఆరాధ్య చీరకట్టులో చేసిన ఒక రీల్ చూసి ఆమెను కాస్ట్ చేశాం. ఆమె చేసిన పర్ ఫార్మెన్స్ సూపర్బ్ గా అనిపించింది. సత్య ట్రైన్డ్ యాక్టర్. తను బాగా నటించాడు. శారీ సినిమాలో మెసేజ్ ఉంటుందని చెప్పను గానీ ఈ సినిమా చూశాక అమ్మాయిలు జాగ్రత్తపడతారు”అని అన్నారు. డైరెక్టర్ గిరి కృష్ణకమల్ మాట్లాడుతూ “ఈ సినిమాకు నాకు ఇద్దరు గొప్ప యాక్టర్స్ సత్య యాదు, ఆరాధ్య రూపంలో దొరికారు. ఆరాధ్య దేవి ఎలా నటిస్తుందో నాకు తెలియదు. ఆమె రీల్స్ మాత్రమే చూశాను. కానీ అద్భుతంగా నటించింది. సత్య యాదు కొన్ని సీన్స్‌లో ఎదుట ఏ యాక్టర్ లేకుండా తనకు తాను పర్‌ఫార్మ్ చేయాల్సివచ్చేది.

## అందరు సెలబ్రిటీలు చేస్తున్నారు.. తప్పేంటనుకున్నా..! క్షమించండి..

బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినవారిలో యూట్యూబర్ల నుంచి సినిమా స్టార్ల వరకు చాలామంది ఉన్నారు. అయితే వీరిలో కొంతమందికి ఈ యాప్స్ గురించి కనీస అవగాహన లేదు. నిమిషానికి లక్షలు ఇస్తున్నారనగానే ముందూవెనకా ఆలోచించకుండా ప్రమోషన్స్ చేశారు. ఇప్పుడేమో కేసు లో ఇరుక్కుని బాధపడుతున్నారు. ఆ జాబితాలో హీరోయిన్ అనన్య నాగళ్ల కూడా ఉంది. అవగాహన లేకపోవడం వల్లే సదరు యాప్స్‌ను ప్రమోట్ చేశామని అంగీకరించింది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులకు క్షమాపణలు తెలియజేసింది. నేను తెలిసి ప్రమోషన్స్ చేయలేదు. అందరు సెలబ్రిటీలు చేస్తున్నారు.. కాబట్టి అందులో తప్పేం లేదనుకున్నాను. కానీ ఇకమీదట జాగ్రత్తగా ఉంటాను. బాధ్యతగా మసులుకుంటాను అని పోస్ట్ పెట్టింది.

అదే సమయంలో మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయడాన్ని తప్పు పట్టింది. ప్రభుత్వ ఆస్తులపై బెట్టింగ్ యాప్స్‌ను ఇలా యథేచ్ఛగా ప్రమోట్ చేస్తున్నారు. అలాంటప్పుడు అది చట్టరీత్యా నేరమని మాకెలా తెలుస్తుంది? అని ప్రశ్నించింది. ఇది చూసిన కొందరు నెటిజన్లు.. ఆమె తెలియక చేశానని చెప్పాక నిందించడం సరి కాదని భావిస్తున్నారు. మరికొందరేమో.. లక్షల మంది అభిమానులున్నప్పుడు ఏ చిన్న పోస్ట్ పెట్టాలన్నా దాని దుష్ప్రభావాలను ముందుగానే బేరీజు వేసుకోవాలి అని సూచిస్తున్నారు. మల్లేశం సినిమాతో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు కథానాయికగా పరిచయమైంది అనన్య నాగళ్ల. ప్లే బ్యాక్, వకీల్ సాబ్, మాస్ట్రో, మళ్లీ పెళ్లి వంటి పలు సినిమాలు చేసింది. గతేడాది.. తంత్ర, డార్లింగ్, పొట్టేల్, శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ సినిమాలతో మెప్పించింది.







## చిన్న సినిమాల హడావిడి

గత వారం కోర్ట్ రూపంలో ఒక చిన్న సినిమాకు పెద్ద విజయం దక్కడం చూసి బాక్సాఫీస్ హ్యాపీగా ఉంది. ఎంత నిర్మాత నాని అయినప్పటికీ కంటెంట్ లేకపోతే ప్రేక్షకులు నిర్మొహమాటంగా తిరస్కరించే ట్రెండ్‌లో ఎక్కువ శాతం కొత్తవాళ్లు నటించిన సీరియస్ డ్రామాకు వారం తిరక్కుండానే ముప్పై కోట్ల వసూళ్లు దాటడం చిన్న విషయం కాదు. ఈ నేపథ్యంలో రేపు మార్చి 21 ఏకంగా ఏడుకి పైగా చిన్న చిత్రాలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాయి. కమెడియన్ సప్తగిరి ‘పెళ్లి కాని ప్రసాద్’కి ప్రమోషన్లు బాగానే జరిగాయి. కంటెంట్ మీద నమ్మకంతో ఇవాళ హైదరాబాద్ లో మూడు ప్రీమియర్లు వేస్తున్నారు. ఈ మధ్య కనిపించడం తగ్గించిన ఆది సాయికుమార్ ‘షణ్ముఖ’గా వస్తున్నాడు. ఫాంటసీ థ్రిల్లర్ గా రూపొందిన ఈ మూవీకి పెద్దగా పబ్లిసిటీ చేస్తున్న దాఖలాలు లేవు. దర్శక నిర్మాతలు మాత్రం హిట్టు పట్ల ధీమాగా ఉన్నారు. కోర్ట్ తో పేరు తెచ్చుకున్న హర్ష్ రోషన్ ఒక ప్రధాన పాత్ర పోషించిన ‘టుక్ టుక్’ ఏదో వెరైటీ కాన్సెప్ట్ తో రూపొందింది. టాక్ బాగుంటే జనాన్ని ఆశించవచ్చు. విదేశాల్లో షూటింగ్ జరుపుకున్న ‘అనగనగా ఆస్ట్రేలియా’ రేపే వస్తోంది. క్రైమ్ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన మరో రెండు చిత్రాలు ఆర్టిస్ట్, ది సస్పెక్ట్ బరిలో ఉన్నాయి. వెరైటీ టైటిల్ పెట్టుకున్న బాలీవుడ్ డబ్బింగ్ ‘కిస్ కిస్ కిసిక్’కి హడావిడి చేస్తున్నారు. ఇవి కాకుండా రెండు రీ రిలీజులు వస్తున్నాయి. పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ‘ఎవడే సుబ్రమణ్యం’కు మరోసారి ఆదరణ దక్కుతుందనే నమ్మకం వైజయంతి మూవీస్ టీమ్ లో ఉంది. రెండేళ్లు తిరక్కుండానే తీసుకొస్తున్నా ‘సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్’ బుకింగ్స్ ఆశ్చర్యకరంగా ఉన్నాయి. అడ్వాన్స్‌లోనే కోటి రూపాయలు గ్రాస్ దాటడం రికార్డే. వీటితో పాటు కోర్ట్ రెండో వారంలోనూ స్ట్రాంగ్ గా కొనసాగనుంది. చాలా సెంటర్లలో సెకండ్ వీకెండ్ కి స్క్రీన్లు పెంచుతున్నారు. వచ్చే వారం పెద్ద సినిమాలు క్యూ కట్టిన నేపథ్యంలో ఇప్పుడొచ్చేవన్నీ ఎక్స్ ట్రాడినరి టాక్ తో మెప్పించగలిగితేనే నిలబడతాయి

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,